# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 80 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, ఆదివారం 17-05-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




కూటమి పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం



ఐసిస్ అగ్రనేత బిలాల్ హతం.. అతనిక ఆఫ్రికన్లను భయపెట్టలేడు

## నా జీవితాశయం ఇదే

ఈ నాలుగు కార్యక్రమాలే నా ప్రాధాన్యం: సీఎం చంద్రబాబు

- పరిశుభ్రత, పేదరిక నిర్మూలన, జనాభా పెరుగుదల, భూ రికార్డుల ప్రక్షాళనే తన ప్రాధాన్యతలని స్పష్టం చేసిన సీఎం
- రాష్ట్రవ్యాప్తంగా 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన చంద్రబాబు
- ఉత్తరాంధ్ర నుంచి వలసలు పోవద్దు, ఉత్తరాంధ్రకే వలసలు రావాలన్నదే తన సంకల్పమని వెల్లడి
- గత ప్రభుత్వ పాలనను 'గొడ్డలి పార్టీ'గా అభివర్ణిస్తూ, విధ్వంసానికి, అభివృద్ధికి ఉన్న తేడాను గమనించాలని ప్రజలకు పిలుపు
- నరసన్నపేట నియోజకవర్గానికి పలు అభివృద్ధి పనులను మంజూరు చేస్తూ వేదికపై నుంచే హామీ



2లో

శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో జరిగిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' ప్రజా వేదిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తన ప్రభుత్వ దార్శనికతను, భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించారు. తన మనసుకు దగ్గరైన నాలుగు కార్యక్రమాలే రాష్ట్ర భవిష్యత్తుకు మూలస్తంభాలని ఆయన పునరుద్ఘాటించారు. రాష్ట్రాన్ని పరిశుభ్రంగా మార్చే 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర', పేదలకు అండగా నిలిచే సంక్షేమ పథకాలు, జనాభా సమతుల్యత, భూ రికార్డుల ప్రక్షాళన తన జీవితాశయమని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' అనే కొత్త కార్యక్రమాన్ని

## పవన్ పార్టీ పెట్టింది సీఎం అవ్వడనికి కాదు

ఆ విషయం మాకు ఎప్పుడో తెలుసు: అంబటి రాంబాబు



- నటుడు విజయ్‌తో పోలికపై స్పందించిన పవన్ కల్యాణ్
- ఒంటరిగా పోటీ చేస్తే ఓడించారని పవన్ వ్యాఖ్య
- పవన్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన అంబటి రాంబాబు
- పవన్ పార్టీ పెట్టింది సీఎం అవ్వడానికి కాదన్న అంబటి
- ప్రజలకు ఇప్పుడే నిజం తెలుస్తోందంటూ విమర్శ

జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై వైసీపీ నేత అంబటి రాంబాబు ఘాటు విమర్శలు చేశారు. - మిగతా 2 లో

## ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మహిళలు దుర్మరణం



- కాకినాడ పరిధిలోని కొవ్వూరు బ్రిడ్జి సమీపంలో ప్రమాదం
- రోడ్డు దాటుతున్న మహిళలను ఢీకొట్టిన టిప్పర్
- అక్కడికక్కడే నలుగురు మహిళలు దుర్మరణం
- వాహనాన్ని వదిలేసి పరారైన డ్రైవర్
- మహిళల మృతి తనను కలచివేసిందన్న లోకేష్

కాకినాడ రూరల్ పరిధిలోని కొవ్వూరు బ్రిడ్జి సమీపంలో ఈ ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం - మిగతా 2 లో

## విదేశాల్లో ఉన్న విషయాన్ని మర్చిపోయా

సొంత దేశంలో ఉత్సవానికి హాజరైనట్టుగా ఉంది: మోదీ



- నెదర్లాండ్స్ లోని ది హేగ్ లో ప్రవాస భారతీయుల ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన మోదీ
- ఆర్థిక, సాంకేతిక రంగాలలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని వ్యాఖ్య
- సెమీకండక్టర్ల తయారీ రంగంలో వేగంగా ముందడుగు వేస్తున్నామన్న ప్రధాని

భారతదేశం ప్రస్తుతం ఆర్థిక, సాంకేతిక రంగాలలో ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రధాని మోదీ అన్నారు. నెదర్లాండ్స్ పర్యటనలో భాగంగా 'ది హేగ్' - మిగతా 2 లో

## మళ్లీ యుద్ధానికి సిద్ధమవుతున్న ట్రంప్

వచ్చే వారంలో ఇరాన్‌పై భీకర దాడులు?



- చర్చలు విఫలమైతే మళ్లీ వైమానిక దాడులు
- ప్రణాళికలు సిద్ధం చేస్తున్న పెంటగాన్
- ఇజ్రాయెల్‌తో కలిసి ఉమ్మడి సైనిక విన్యాసాలు
- 'న్యూయార్క్ టైమ్స్' సంచలన కథనం

చైనా పర్యటన ముగించుకొని స్వదేశానికి తిరిగొచ్చిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్ విషయంలో కీలక నిర్ణయం తీసుకోబోతున్నారని సమాచారం. ఆ దేశంతో నెలకొన్న ఉద్రిక్తతలను సైనిక బలంతోనే పరిష్కరించేందుకు వైట్ హౌస్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ చర్చలు విఫలమైతే ఇరాన్‌పై తిరిగి వైమానిక దాడులు చేయాలని పెంటగాన్ వ్యూహాలు రచిస్తున్నట్లు ప్రముఖ పత్రిక 'న్యూయార్క్ టైమ్స్' పేర్కొంది. - మిగతా 2 లో

## సీఎం విజయ్ వద్ద కీలక బాధ్యతలు

- తమిళ నాడు మంత్రులకు శాఖలను కేటాయించిన టీవీకే ప్రభుత్వం
- తమిళనాడు ప్రభుత్వం మంత్రులకు శాఖలను కేటాయించింది.
- ఈ క్రమంలో సీనియర్ టీవీకే నాయకుడు కేఏ సెంగోట్టయ్యన్‌ను ఆర్థిక మంత్రిగా టీవీకే విజయ్ నియమించారు.



2లో

టీవీకే విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్నాక రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఈ క్రమంలో పాలనలో విజయ్ దళపతి తనదైన మార్క్ చూనిస్తున్నారు. మొత్తంగా తమిళనాడులో డీఎంకే, అన్నాడీఎంకే పాలనను చూసిన ప్రజలకు కొత్తగా టీవీకే పార్టీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో ముందుకు వెళు_న్నారు. ఈ క్రమంలో తమిళనాడు ప్రభుత్వం తాజాగా మంత్రులకు శాఖను కేటాయిస్తు కీలక నిర్ణయం తీసుకుంది. సీఎం విజయ్ దళపతి హోం మంత్రిత్వ శాఖను తనకే

## పార్టీలో ఉండాలనుకునే వారు ఉండొచ్చు

వద్దనుకుంటే వెళ్ళవచ్చు: మమతా బెనర్జీ



- టీఎంసీ నుంచి పోటీ చేసిన అభ్యర్థులతో మమతా బెనర్జీ భేటీ
- పార్టీ తిరిగి పుంజుకుంటుందని మమతా బెనర్జీ ధీమా
- టీఎంసీ ఎప్పటికీ తలవంచదన్న మమతా బెనర్జీ

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత, తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో

## బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయండి

- ప్రధాని మోదీకి తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత లేఖ
- కేంద్ర మంత్రివర్గం నుంచి బండి సంజయ్‌ను తొలగించాలని డిమాండ్
- కుమారుడిపై పోక్సో కేసు నమోదు కావడమే ఇందుకు కారణం
- హోం శాఖ మంత్రిగా ఉంటే దర్యాప్తు ప్రభావితమవుతుందని ఆరోపణ
- నిష్పక్షపాత విచారణ కోసం బర్తరఫ్ చేయాలని విజ్ఞప్తి




కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను మంత్రివర్గం నుంచి తక్షణమే తొలగించాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కె. కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె ప్రధాని మోదీకి ఒక లేఖ రాశారు. బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు కావడమే కవిత డిమాండ్‌కు ప్రధాన కారణం. "కేంద్ర మంత్రివర్గ కూర్పుకు - మిగతా 2 లో

## 'మీరు ఇలాగే చేస్తే భద్రతా సిబ్బంది గన్ తీయాల్సి వస్తుంది'

ఢిల్లీలో జర్నలిస్టుకు రష్యా మంత్రి వార్నింగ్

- ఢిల్లీలో మీడియా సమావేశంలో రష్యా మంత్రి సెర్గీ లావ్‌రోవ్ ఆగ్రహం
- ఫోన్‌తో అంతరాయం కలిగించిన జర్నలిస్టుపై తీవ్ర వ్యాఖ్యలు
- భద్రతా సిబ్బంది గన్ తీస్తారని హెచ్చరించిన లావ్‌రోవ్



బ్రిక్స్ సదస్సు కోసం భారత్‌లో పర్యటిస్తున్న రష్యా విదేశాంగ మంత్రి ప్రధాని మోదీతో భేటీ అయి ద్వైపాక్షిక అంశాలపై చర్చలు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్ భారత పర్యటనలో ఒక అనూహ్య ఘటన - మిగతా 2 లో

## 'ఇన్‌స్టాగ్రామ్ అమ్మాయిల కోసమే'

ఎలాన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు

- సోషల్ మీడియాలోని వైరల్ థ్రెడ్‌పై మస్క్ కామెంట్
- మగవాళ్లు ఇన్‌స్టా వాడకంపైనా అనుచిత వ్యాఖ్యలు
- తీవ్రస్థాయిలో మండిపడుతున్న నెటిజన్లు



ఇన్‌స్టాగ్రామ్‌పై ప్రముఖ బిలియనీర్ ఎలాన్ మస్క్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆ వేదిక కేవలం అమ్మాయిల కోసమేనంటూ సోషల్ మీడియాలో - మిగతా 2 లో

## భోజ్‌శాల తీర్పు బాబ్రీ మసీదు తీర్పులాంటిదే

- భోజ్‌శాల తీర్పు బాబ్రీ మసీదు తీర్పును పోలి ఉందన్న ఒవైసీ
- ఇది కూడా నమ్మకం ఆధారంగానే ఇచ్చిన తీర్పు అని విమర్శ
- ప్రార్థనా స్థలాల చట్టాన్ని, చారిత్రక ఆధారాలను హైకోర్టు విస్మరించిందని ఆరోపణ
- మోదీ ప్రభుత్వం, ఏఎస్ఐ కుమ్మక్కయ్యాయని వ్యాఖ్యలు
- ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో న్యాయం జరుగుతుందని ఆశాభావం



మధ్యప్రదేశ్‌లోని భోజ్‌శాల-కమల్ మౌలా మసీదు సముదాయాన్ని ఆలయంగా ప్రకటిస్తూ ఆ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పు బాబ్రీ మసీదు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పోలి ఉందని ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. ఈ తీర్పు పూర్తిగా తప్పులతో కూడుకున్నదని, అనేక ప్రాథమిక వాస్తవాలను న్యాయస్థానం విస్మరించిందని ఆయన ఆరోపించారు. - మిగతా 2 లో

## ప్రభుత్వ ఉద్యోగులకు రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్

- వారంలో ఐదు రోజులే పనిదినాలు?
- తెలంగాణ సర్కార్ ప్రభుత్వ ఉద్యోగులకు అదిరిపోయే శుభవార్త చెప్పేందుకు సిద్ధమైంది.
- వారంలో ఐదు రోజులు మాత్రమే పనిదినాలు దిశగా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది
- రేవంత్ సర్కార్ ప్రభుత్వ ఉద్యోగులకు అదిరిపోయే శుభవార్త



2లో

ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా కేంద్రం ఇచ్చిన పిలుపు మేరకు ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా వారంలో ఐదు రోజులు పనిదినాలను అమలు చేయాలని ఉద్యోగ సంఘాలు కోరాయి.

## జాతీయ డెంగ్యూ డే సందర్భంగా ర్యాలీ



**తాడిపత్రి మే 16 (అఖండ భూమి న్యూస్):** జాతీయ డెంగ్యూ డేను పురస్కరించుకొని మలేరియా అధికారి ఓబుల్ ఆధ్వర్యంలో అర్బన్ పిహెచ్ సి వైద్యాధికారి సుమన్ అధ్యక్షతన వైద్య, ఆరోగ్య సిబ్బంది శనివారం ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ నగర్ లో నిర్వహించిన ఈ ర్యాలీలో భాగంగా, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ అక్కడి ప్రజలకు డెంగ్యూ పై అవగాహన కల్పించడం జరిగింది. దోమ కుట్టడం మూలంగా డెంగ్యూ వ్యాధి ప్రబలుతుందని, ఆ వ్యాధి బారిన పడకుండా ఉండాలంటే, దోమలు వృద్ధి చెందకుండా అవి మన ఇంటి పరిసరాలలో పెరగకుండా చూసుకోవాలని వివరించారు. దోమలు వృద్ధి చెందకుండా ఉండడంలో భాగంగా, పరిసరాలలో ఎక్కువ కాలం నీరు నిలువ ఉండకుండా చూడాలన్నారు. దోమలను నియంత్రించండి డెంగ్యూ బారిన మీరు మీ కుటుంబ సభ్యులు పడకండి అన్న నినాదాలను ర్యాలీలో భాగంగా కాలనీలో వారు నినదిస్తూ ర్యాలీని కొనసాగించారు. మీరు మీ కుటుంబం డెంగ్యూ నుండి రక్షణ పొందండి. డెంగ్యు నివారణ మన అందరి భాద్యత అంటూ చెక్ -క్లిన్ -కవర్ , పరిశీలించండి -శుభ్రంచేయండి -మూతలు వేయండి అన్న నినాదాలతో అంబేద్కర్ నగర్లో వైద్య ఆరోగ్య సిబ్బంది ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఎం ఎల్ హెచ్ పి లు, సూపర్వైజర్లు కే. శాంతమ్మ, కృష్ణమోహన్, నాగరత్న, ఆరోగ్య కార్యకర్తలు మఠం భీమేశ్వర్, సంజీవ కృష్ణ, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

## సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి ప్రత్తిపాటి శంకుస్థాపన

రూ.33 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్లు, డ్రైన్లు, తాగునీటి పైపుల ఏర్పాటు పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే







**చిలకలూరిపేట మే 16 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వంలో పరుగులు పెడుతున్న పట్టణాభివృద్ధిలో భాగంగా శనివారం స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పలు సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నా దేశం నా బాధ్యత నినాదాన్ని ఆచరణ సాధ్యం చేసే క్రమంలో ఎలక్ట్రికల్ స్కూటీపై పర్యటించిన ప్రత్తిపాటి.. పట్టణంలో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనుల్ని స్వయంగా పరిశీలించారు. 20కి.మీ పైగా స్కూటీపై తిరిగిన ప్రత్తిపాటి.. స్థానిక 7 వ వార్డులో బస్టాండ్ వద్ద రూ.10 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైన్లు, నూతన తాగునీటి పైప్ లైన్ ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం అదే వార్డులో గుంటూరు ఆర్అండ్బీ రోడ్డు అనుసంధానిస్తూ రూ.13 లక్షలతో వేయనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. చివరిగా 11వ వార్డులో కబేళా వద్ద రూ.10 లక్షలతో వేయనున్న సీసీరోడ్డుకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, మున్సిపల్ అధికారులకు పట్టణాభివృద్ధిపై ప్రత్తిపాటి కీలక సూచనలు చేశారు.

కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు ముల్లా కరీముల్లా, మురకొండ మల్లిబాబు, కొత్త కోటేశ్వరరావు, సుభాని, మజీద్, బాజీ, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరిబాబు, డిఇ అబ్దుల్ రహీమ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, టీడీపీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాలచర్ల నాగేంద్ర చౌదరి మాతృమూర్తి మరణానికి సంతాపం తెలిపిన పలువురు టిడిపి నేతలు, పలువురు ప్రముఖులు, మీడియా ప్రతినిధులు





**కాకినాడ జిల్లా జగ్గంపేట మే 16 (అఖండ భూమి న్యూస్):** అన్నవరం దేవస్థానం పాలక మండలి సభ్యులు, టిడిపి యువ నాయకులు పాలచర్ల నాగేంద్ర చౌదరి మాతృమూర్తి అనంతలక్ష్మి స్వర్గస్తురాలైన విషయం తెలుసుకున్న ప్రముఖ సిద్ధాంతి గరికిపాటి నాగేశ్వర శర్మ, ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ గెద్దాడ సత్యవేణి, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు, జిల్లా టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి చదరం చంటిబాబు, జిల్లా టిడిపి కార్యదర్శి పోలినాటి ధర్మానందకుమారి శాస్త్రి, జగ్గంపేటలోని వారి నివాసానికి వెళ్లి పాలచర్ల నాగేంద్ర చౌదరి ని, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి స్వర్గీయ అనంతలక్ష్మి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ, నాగేంద్ర చౌదరి తల్లి గారి మరణం తమను తీవ్రంగా కలచివేసిందని, అనంతలక్ష్మి మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దివంగతురాలి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని శ్రీ సత్యదేవ స్వామి వారిని ప్రార్థిస్తున్నామని పేర్కొన్నారు. పరామర్శించిన వారిలో మల్లి సాల, తాళ్లూరు, కిర్లంపూడి మాజీ సర్పంచులు సర్వసిద్ధి లక్ష్మణరావు, పి వెంకటేశ్వరరావు, గుడాల రాంబాబు, కాళ్ల వెంకటేష్, జనసేన నేతలు ఉలిసి ఐరాజు, మొగిలి గంగాధర్,సింగలూరి రామదీప్, రామిరెడ్డి, డ్రిల్ మాస్టర్ శ్రీను, మీడియా ప్రతినిధులు వడ్డీ సుధాకర్, మొల్లేటి సాంబశివ, సందక పద్మనాభం, బాబి తదితరులు పాల్గొన్నారు.

## స్కూలు బస్సులకు భద్రతా ప్రమాణాలు తప్పనిసరి

ఉప రవాణా కమిషనర్ ఎం. వీర్రాజు.

**అనంతపురం మే 16 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాలల బస్సులకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు భద్రతా ప్రమాణాలు తప్పనిసరి అని జిల్లా ఉప రవాణా కమిషనర్ ఎం. వీర్రాజు అన్నారు. ఈ వేసవి సెలవులలో జిల్లాలోని అన్ని ప్రైవేటు విద్యా సంస్థల బస్సులకు, మోటార్ వాహన చట్టం 1988 లో భాగంగా ఎ ఐ ఎస్ 63 ప్రకారం విద్యార్థుల భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఆయా పాఠశాలల బస్సులు ఉండాలని ఆయన తెలిపారు. అందులో భాగంగా ఆయా పాఠశాలల బస్సులను తనిఖీ చేస్తున్నట్టు ఉప రవాణా కమిషనర్ ఎం. వీర్రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో గల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు 5 బృందాలుగా ఏర్పడి, ఈ తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 680 ప్రైవేట్ స్కూలు బస్సులు ఉన్నాయని, అందులో ఇప్పటి వరకు 584 బస్సులను తనిఖీ చేయడం జరిగిందన్నారు. వీటిలో 254 బస్సులు అన్ని భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని, మిగిలిన 330 బస్సులలో లోటుపాట్లను గుర్తించి ఆయా స్కూల్ యాజమాన్యాలకు 7 రోజులలో లోపాలను సవరించుకుని మరలా రవాణా అధికారుల తనిఖీలకు బస్సులను తీసుకురావాల్సిందిగా నోటీసులు జారీ చేశామన్నారు. ఈ నెల 25 లోపు జిల్లాలో గల అన్ని స్కూలు బస్సులు ఏ టి ఎస్ కేంద్రం ద్వారా ఫిట్నెస్ సర్టిఫికెట్ పొందాలని కోరారు. అలాగే ప్రమాద రహిత డ్రైవింగ్ పద్ధతులు, ట్రాఫిక్ నిబంధనలు, విద్యార్థుల భద్రత పట్ల యాజమాన్యాలు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి ఆయా విద్యా సంస్థల యాజమాన్యాలకు మరియు డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్నట్లు ఉప రవాణా కమిషనర్ పేర్కొన్నారు. విద్యార్థుల భద్రత పట్ల రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో అన్ని విద్యా సంస్థలు ఈ విధి విధానాలను తప్పని సరిగా పాటించాలని ఉప రవాణా కమిషనర్ కోరారు.

# ఇంధన భద్రతతో పర్యావరణంతో పాటు ప్రజారోగ్యానికి మేలు : ప్రత్తిపాటి

దేశ ఆర్థిక భద్రత దృష్ట్యానే మోదీ, చంద్రబాబుల పొదుపు చర్యలు.

హైబ్రిడ్ మోడల్ మహానాడు.. అధినాయకత్వ సమయోచిత నిర్ణయం.

సమయం..ఖర్చు ఆదాతో పాటు... కార్యకర్తలకు అదనపు మేలు.

గతంలో కియా.. తాజాగా ఫైటర్ జెట్స్ తయారీ ప్రాజెక్ట్.. ప్రధాన ప్రాజెక్టులు, కీలక పరిశ్రమలతో చంద్రబాబు రాయలసీమను రాయల్ సీమగా మార్చారు.

ప్లాస్టిక్ వాడకంతో చేజేతులా అనారోగ్య సమస్యలు కొని తెచ్చుకున్నట్టే.

'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర'లో ప్రజలు, వ్యాపారులకు ప్లాస్టిక్ అనర్థాలపై అవగాహన కల్పించిన ప్రత్తిపాటి.

ఇంధన పొదుపులో భాగంగా 12 కి.మీ మేర ఎలక్ట్రికల్ స్కూటీపై ప్రయాణించిన ప్రత్తిపాటి.










**చిలకలూరిపేట మే 16 (అఖండ భూమి న్యూస్):** దేశ ఆర్థిక భద్రత.. ప్రజల శ్రేయస్సు కోసమే ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు సహా ప్రధాన నాయకులందరూ పొదుపు చర్యల్లో భాగస్వాములు అవుతున్నారని, వారి ఆలోచనల గొప్పతనం, ఇప్పుడు తెలియకపోయినా భవిష్యత్ లో ఊహించని ఉత్తమ ఫలితాలు అందిస్తుందని శాసనసభ్యులు, టీడీపీ జోనల్ కో ఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.శనివారం ఆయన పట్టణంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంధన భద్రతలో భాగంగా తన నివాసం నుంచి ఎలక్ట్రికల్ స్కూటీపై కార్యక్రమానికి బయలుదేరిన ప్రత్తిపాటి..దాదాపు 20 కి.మీ.లకు పైగా ప్రయాణించి, పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్ని స్వయంగా పరిశీలించారు. అనంతరం స్థానిక రైతుబజార్లో నిర్వహించిన స్వచ్ఛాంధ్రలో పాల్గొని, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలు, వ్యాపారులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.

### వర్చువల్ మహానాడు.. సమయోచిత నిర్ణయం

ప్రస్తుతం యావత్ దేశం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న వేళ.. టీడీపీకి ప్రతిష్ఠాత్మక కార్యక్రమం.. గొప్ప పసుపు పండుగ అయిన మహానాడు నిర్వహణ విషయంలో అధినాయకత్వం సమయోచిత నిర్ణయం తీసుకుందని ప్రత్తిపాటి చెప్పారు. హైబ్రిడ్ మోడల్ మహానాడు నిర్వహణతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడానికి మంచి అవకాశం దొరుకుతుందన్నారు. గతంలో కరోనా సమయంలో ఇదే విధంగా నిర్వహించిన వర్చువల్ మహానాడు విజయవంతమైన విషయాన్ని ప్రత్తిపాటి గుర్తుచేశారు. ఖర్చు, వనరులు తగ్గడంతో పాటు.. పొదుపు సొమ్ముతో భవిష్యత్ లో కార్యకర్తలకు అదనపు మేలు కలుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

### రాయలసీమను.. చంద్రబాబు 'రాయల్' సీమను చేశారు..

దేశంలోనే అత్యంత దుర్భిక్ష ప్రాంతాల్లో ఒకటైన మన రాయలసీమను ముఖ్యమంత్రి చంద్రబాబు నిజంగా రాయల్ సీమగా మార్చారని, ఆయన నాయకత్వబలం, సంకల్పంతో పాటు, యువనేత లోకేశ్ ఐడీయాలజీతో సీమలో కనివినీ ఎరుగని అభివృద్ధిని చూస్తున్నామని ప్రత్తిపాటి తెలిపారు. గతంలో కియా పరిశ్రమను తీసుకొచ్చిన చంద్రబాబు.... తాజాగా కేంద్ర ప్రభుత్వ సంస్థ డీఆర్డీవో సహకారంతో ఫైటర్ జెట్స్ తయారీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారన్నారు. సమర్థుడైన నాయకుడు గొప్పగొప్ప పరిశ్రమలు,ప్రాజెక్టులు తీసుకొస్తున్నందునే రాయలసీమను ఇకపై 'రాయల్' సీమగా చూడబోతున్నామన్నారు. ప్రపంచమంతా లే ఆఫ్ ల సంక్షోభంతో ఉద్యోగులు, నిరుద్యోగ యువత బెంబేలెత్తుతుంటే, రాష్ట్ర యువత మాత్రం చంద్రబాబు, లోకేశ్ లపై ఉన్న నమ్మకం, భరోసాతో గుండెలపై చేయి వేసుకొని ప్రశాంతంగా ఉన్నారని ప్రత్తిపాటి చెప్పారు.

### ప్లాస్టిక్ వాడకంతో ప్రజలకు పెను ప్రమాదాలు...

స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని.. ప్రజల ఆరోగ్యంతో పాటు.. పర్యావరణ హితాన్ని కాంక్షించే గొప్ప అంశమని ప్రత్తిపాటి చెప్పారు. ప్రతినెలా మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్ని చైతన్యవంతుల్ని చేస్తున్నామన్నారు. స్థానిక రైతు బజార్ లోని వర్తకులు, వినియోగదారులతో మాట్లాడిన ప్రత్తిపాటి. ప్లాస్టిక్ వినియోగించబోమని వారితో ప్రతిజ్ఞ చేయించి, దాన్ని వినియోగిస్తే చేజేతులా అనారోగ్యాన్ని కొని తెచ్చుకోవడమేని సూచించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల భూమితో పాటు...సకల జీవరాశులకు పొంచి ఉన్న పెను ప్రమాదాల్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. ప్లాస్టిక్ స్థానంలో కాటన్, జ్యూట్ బ్యాగులు, సంచులు వినియోగించాలన్నారు. వ్యాపారులు కూడా ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టేలా వినియోగదారుల్ని ప్రోత్సహించాలని ప్రత్తిపాటి సూచించారు.కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు ముల్లా కరీముల్లా, మురకొండ మల్లిబాబు, కొత్త కోటేశ్వరరావు, తుపాకుల అప్పారావు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, డిఇ అబ్దుల్ రహీమ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, టీడీపీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యను అందించే దిశగా శ్రీ కృష్ణ చైతన్య ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్

కిట్స్ తొలి ఆటోనమస్ బి.టెక్,ఎం.టెక్ ఫలితాల ప్రకటన.

శ్రీ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో తొలి ఆటోనమస్ బ్యాచ్ ఫలితాల విడుదల.



**మార్కాపురం, మే 16 (అఖండ భూమి న్యూస్):** కృష్ణ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ (ఖ౫ూ)మార్కాపురం స్వయం ప్రతిపత్తి (ూబ్శీఅశీఎశిబం) హోదా సాధించిన అనంతరం నిర్వహించిన తొలి విద్యా పరీక్షల ఫలితాలను శనివారం నాడు కళాశాల కార్యాలయంలో ఘనంగా విడుదల చేశారు.సంస్థ స్వయం ప్రతిపత్తి పొందిన తరువాత నిర్వహించిన మొట్టమొదటి బి.టెక్ ప్రథమ సంవత్సరం మరియు ఎం.టెక్ ప్రథమ సంవత్సరం తొలి ఆటోనమస్ బ్యాచ్ ఫలితాలు అధికారికంగా విడుదల చేసారు.ఈ కార్యక్రమం కళాశాల చరిత్రలో ఒక ప్రత్యేక ఘట్టంగా నిలిచిందని కళాశాల కార్యదర్శి మరియు కరస్పాండెంట్ శ్రీ కృష్ణ చైతన్య తెలిపారు.స్వయం ప్రతిపత్తి హోదా ద్వారా విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్య అందించే అవకాశాలు విస్తరించాయని,పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రూపొందించిన సిలబస్,ప్రాక్టికల్ ఆధారిత బోధన,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన శిక్షణ విధానాలు విద్యార్థుల భవిష్యత్తుకు మరింత ఉపయోగపడతాయని పేర్కొన్నారు.విద్యార్థులు కేవలం అకాడమిక్ ఫలితాలకే పరిమితం కాకుండా,ఉద్యోగ అవకాశాలు,పరిశోధన రంగం,ఉన్నత విద్యా అవకాశాలు మరియు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.

### విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యం.

కళాశాల ప్రిన్సిపాల్ డా.వి. కృష్ణ రెడ్డి మాట్లాడుతూ,ఆటోనమస్ విధానం ద్వారా విద్యార్థులకు నూతన విద్యా పద్ధతులు, ఆధునిక సిలబస్,నిరంతర మూల్యాంకన విధానం అమలు చేస్తున్నామని తెలిపారు.అంతేకాకుండా విద్యార్థులలో సాంకేతిక నైపుణ్యాలు,కమ్యూనికేషన్ స్కిల్స్,సమస్యల పరిష్కార సామర్థ్యం మరియు ఉద్యోగ అవకాశాలకు అవసరమైన అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు.

### పరీక్షల నిర్వహణలో పారదర్శకతకు ప్రాధాన్యత.

ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డా. రంగనాయకులు,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ కిషోర్ మాట్లాడుతూ ఆటోనమస్ విధానంలో పరీక్షల నిర్వహణ పూర్తిస్థాయి పారదర్శకతతో జరిగిందని,పరీక్షల నిర్వహణ, మూల్యాంకన విధానాలు అత్యున్నత ప్రమాణాలతో అమలు చేయబడినట్లు పేర్కొన్నారు.ప్రతి విద్యార్థి ప్రతిభకు తగిన గుర్తింపు లభించేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు వివరించారు.అనంతరం సిఎస్ఈ విభాగాధిపతి డా. అనిల్ మాట్లాడుతూ విద్యార్థుల మెరుగైన ఫలితాల కోసం అధ్యాపకులు నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రత్యేక తరగతులు,మెంటరింగ్ విధానం,విద్యార్థుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ ద్వారా మరింత నాణ్యమైన ఫలితాలను సాధించడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి మరియు కరస్పాండెంట్ శ్రీ కృష్ణ చైతన్య,ప్రిన్సిపాల్ డా. వి. కృష్ణ రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ డా. రంగనాయకులు,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ కిషోర్,సిఎస్ఈ హెచ్.ఓ.డి డా. అనిల్,అధ్యాపకులు మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# భ్రూణ హత్యలు నిరోధానికి చర్యలు తప్పనిసరి

ఇన్చార్జి డిఎంహెచ్ ఓ శ్రీనివాసరెడ్డి.




**అనంతపురం మే 16 (అఖండ భూమి న్యూస్):** భ్రూణ హత్యల నివారణకు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ కమిటీతో ఇంచార్జి డిఎం అండ్ హెచ్ ఓ సి. శ్రీనివాసరెడ్డి అన్నారు. జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో, ఇన్చార్జి డిఎంహెచ్ ఓ అధ్యక్షతన శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కడుపులో ఆడబిడ్డ ఉందని తెలిసిన వెంటనే, అబార్షన్ పేరుతో ఆ పిండాన్ని చిదిమి వేసేందుకు ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాంటి అనుమానితులపై నిఘా పెంచాలని, జిల్లా గర్భస్థ శిశు లింగ నిర్ధారణ జిల్లాస్థాయి నిషేదిత కమిటీ సమావేశంలో తీర్మానించడం జరిగింది అన్నారు. లింగ నిర్ధారణ జరగకుండా తీసుకుంటున్న చర్యలు ఆయన వివరించారు. అవగాహన శిబిరాలు, చట్టం గురించి హెచ్చరికలు అందిస్తున్నట్లు ఆయన వివరించారు. గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టం-1994 అమలుకు కఠిన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రధానంగా వరకట్న సమస్య, ఆడపిల్లలకు రక్షణ లేకపోవడం వలన ఆడపిల్లలు అంటేనే బరువు బాధ్యత అనే దృక్పథముతో ఉండడం అలాగే మగపిల్లలే వంశోద్ధారకులు అనే వివిధ రకాల మూడ నమ్మకాల వలన లింగ వివక్షకు ముఖ్య కారణాలని, వాటిపై అపోహలు తొలగించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసి వివరాలు చెప్పమని అడిగినా అడగమని ప్రోత్సహించినా, చెప్పినా అటువంటి వారికి మొదటి తప్పుగా చట్టప్రకారం 3 సంవత్సరాలు జైలు శిక్ష మరియు 50 వేల రూపాయలు జరిమానా విధించబడుతుందనన్నారు. ఆరోగ్య కార్యకర్తలు క్షేత్రస్థాయిలో లింగ నిర్ధారణ చట్టరీత్య నేరమని గర్భిణీ స్త్రీ కుటుంబ సభ్యులలో ఉన్న అపోహలను తొలగించే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రజలలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఆర్డిటి హెల్త్ డైరెక్టర్ దుర్గేష్ మాట్లాడుతూ రాబోవు తరాల్లో లింగ వివక్షను రూపుమాపేందుకు, ఉన్నత పాఠశాల, కళాశాలలో వకృత్వ వ్యాసరచన, స్కిట్స్, పోటీలు నిర్వహించాలని, లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ సెంటర్లను గుర్తించేందుకు పొరుగు సేవలను వినియోగించుకోవాలని, ఇద్దరు కంటే ఎక్కువ ఆడపిల్లలు ఉండి గర్భవతులుగా ఉన్న తల్లులను గుర్తించి వారిపై నిఘా ఉంచాలని కోరారు. ఆయన సూచనలను పలువురు సభ్యులు బలపరిచారు. లింగ నిర్ధారణ నిందితుల్ని గుర్తించిన ఫిర్యాదుదారులకు భారీ నగదు బహుమతులు ప్రకటించాలని పిడియాట్రిషన్ నవీన్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ సీతామాలక్ష్మి, డాక్టర్ సురేంద్ర నాథ్ రెడ్డి గైనకాలజిస్ట్, పెథాలజిస్ట్ భవాని, డెమో నాగరాజు, న్యాయ సలహాదారులు ఆశ రాణి, డిప్యూటీ మాస్ మీడియా అధికారి లక్ష్మీనారాయణ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్ వేణుగోపాల్, గంగాధర్, విజయ్ భాస్కర్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అనంత జిల్లాకు వరం

## జిల్లా కలెక్టర్ ఆనంద్.





**అనంతపురం మే 16 (అఖండ భూమి న్యూస్):** రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అనంతపురం జిల్లాకు వరం లాంటిదని, ఇన్నోవేషన్ హబ్ సహకారంతో స్టార్టప్‌లను ముందుకు తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ శనివారం పిలుపునిచ్చారు. ప్రతి నెలా 3 వ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నగరంలోని జేఎన్టీయూలో ఉన్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఆర్టీఐహెచ్ అనంతపురశీ స్పోక్ ఆధ్వర్యంలో జిల్లా పరిశ్రమల కేంద్రం సమన్వయంతో "గ్రీన్ ఎంటర్‌ప్రెన్యూర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్" థీమ్ ను ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణ, గ్రామీణ ఉపాధి అభివృద్ధి మరియు గ్రీన్ ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ ప్రోత్సాహం దిశగా స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రీసైక్లింగ్, కంపోస్టింగ్, అప్సైక్లింగ్, డ్రై వేస్ట్ సేకరణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ఏదైనా కొత్త ప్రొడక్ట్‌ను మార్కెట్లోకి తీసుకురావాలన్నా లేదా సహకారం కావాలన్నా బెంగళూరు, హైదరాబాద్ వంటి పెద్ద నగరాలపై ఆధారపడాల్సి వచ్చేదన్నారు. అనంతపురం జిల్లాలో జేఎన్టీయూ, ఎస్కేయు వంటి పెద్ద విద్యాసంస్థలు మరియు ఎన్నో కళాశాలలు ఏర్పాటు కావడం జరిగింది అన్నారు. అంతేకాక జిల్లాలో ప్రైమరీ సెక్టార్ అయిన అగ్రికల్చర్ మరియు హార్టికల్చర్‌లో ఎంతోమంది ఇన్నోవేటర్స్ ఉన్నారన్నారు. అలాంటి వారిని ముందుకు తీసుకెళ్లడానికి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ వంటి సంస్థ చాలా అవసరమన్నారు. గత 3,4 నెలల కాలంలో కొన్ని స్టార్టప్‌లు ఐడియా స్టేజ్ నుండి ప్రొడక్ట్ స్టేజ్ కి వెళ్లడం చాలా సంతోషకరమన్నారు. బెంగళూరు, హైదరాబాద్, తిరుపతి లేదా వైజాగ్‌తో పోలిస్తే మనం ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నామని తెలిపారు. పూర్తిస్థాయి స్టార్టప్ ఎకోసిస్టమ్ జిల్లాలో అభివృద్ధి చెందాల్సి ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సహకారంతో టెక్నాలజీ, మార్కెటింగ్ పరంగా స్టార్టప్‌లను ఎలా ముందుకు తీసుకెళ్లాలన్నదే ఈ సమావేశ ముఖ్య ఉద్దేశమన్నారు. జిల్లాలో కొత్త ప్రొడక్ట్స్‌ను గుర్తించే విషయం చాలా ముఖ్యమన్నారు. ప్రస్తుతం జిల్లాలో వృథాగా పడేస్తున్న బయోమాస్ (వ్యవసాయ వ్యర్థాలు) చాలా ఎక్కువగా ఉన్నాయని, అరటి, ఉల్లిపాయలు వంటి వ్యర్థాలు వాటి నుండి ఎలాంటి ఆదాయం రాకుండా వాటిని పక్కన పడేయాల్సి వస్తోందన్నారు. ఇలాంటి వ్యర్థాలను ఉపయోగించుకోవడానికి సర్క్యులర్ ఎకానమీ మోడల్‌లో మనకు మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. అక్కడ ఏర్పాటు చేసి స్టాండ్ లో ప్రదర్శించిన అరటి నారతో చేసిన పాలు ఉత్పత్తులను చూశానని, అవి చాలా బాగున్నాయన్నారు. మన జిల్లాలో జెఎన్టీయు వంటి పెద్ద విద్యాసంస్థ ఉందని, వారి దగ్గర ల్యాబ్స్ ఉన్నాయని, అలాగే వైఎస్ఆర్ కడప జిల్లాలో హార్టికల్చర్ యూనివర్సిటీ, మన జిల్లాలో అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్ వంటి ప్రభుత్వ సంస్థలు ఉన్నాయన్నారు. ఒక సాధారణ వ్యక్తి నేరుగా అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్‌నో లేదా ప్రైవేట్ కంపెనీలను సంప్రదించి ప్రొడక్ట్ డెవలప్ చేయలేడు కనుక రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సంస్థలన్నింటితో సమన్వయం చేసుకుని, అక్కడి సదుపాయాలను ఉపయోగించుకొని ముందుకు వెళ్లడం ద్వారా ఇక్కడి స్టార్టప్ ఎకోసిస్టమ్ అయస్కాంతంలా మారుతుందన్నారు. మనది అగ్రికల్చర్, హార్టికల్చర్ ఆధారిత ఆర్థిక వ్యవస్థ కాబట్టి, సాఫ్ట్‌వేర్ లేదా టెక్నాలజీ ప్రొడక్ట్స్‌తో పాటుగా, ఈ ప్రైమరీ సెక్టార్‌లో వాల్యూ అడిషన్ ప్రొడక్ట్స్ తయారు చేసి ముందుకు తీసుకెళ్లడం జిల్లాలోని ఎక్కువ మందికి ప్రయోజనకరంగా ఉంటుందని కలెక్టర్ అన్నారు. ఆత్మ పిడి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ మరియు హార్టికల్చర్ సంస్థలు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తో కలిసి పనిచేయాలన్నారు. రైతులతో డిపార్ట్‌మెంట్‌కు ఉన్న మంచి సంబంధాల వల్ల క్షేత్రస్థాయిలో స్టార్టప్‌ల ప్రొడక్ట్స్‌ను టెస్టింగ్ మరియు సర్టిఫికేషన్ చేయడానికి వీలవుతుందన్నారు. గతంలో చదువుకునేటప్పుడు కేవలం ఉద్యోగం సంపాదించాలనే ఆలోచనే ఉండేదనీ, కానీ, ఈ 2026 నాటికి పరిస్థితి పూర్తిగా మారిందని, ఇప్పుడు టెక్నికల్ లేదా ఇతర యూనివర్సిటీల్లో చదివే పిల్లల్లో కనీసం 20 నుండి 30 శాతం మంది సొంతంగా స్టార్టప్ పెట్టుకోవాలనే మైండ్‌సెట్‌తోనే ముందుకు వెళుతున్నారన్నారు. స్టార్టప్ ఎకోసిస్టమ్‌లో 16 నుండి 30 సంవత్సరాల వయస్సు గల యువత రిస్క్ తీసుకోవడానికి ఎక్కువగా ఆసక్తి చూపిస్తారని, ఎందుకంటే వారికి భవిష్యత్తులో మరో 30-35 ఏళ్ల జీవితం ఉంటుందని, వారు కొత్తగా ఏదైనా సాధించగలరన్న భరోసా తో ముందుకు వెళుతుంటారని కలెక్టర్ ఆనంద్ అన్నారు. ఆ దిశగా రతన్ టాటా హబ్ తరపున మరిన్ని మంచి ప్రయత్నాలు జరగాలని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కింద జీఎం డిఐసి అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. అంతకు మునుపు అక్కడే ఏర్పాటు చేసిన పలు ఇన్నోవేటివ్ ప్రొడక్టులను కలెక్టర్ పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛ ఆంధ్ర -- సంపన్న ఆంధ్ర లక్ష్య సాధనలో యువత, మహిళలు, ఎస్.హెచ్.జిల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈవో డా.ఆర్ హఫీజ్ భాష పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డీఏ పిడి. శైలజ, జిల్లా పరిశ్రమల శాఖ జీఎం శ్రీనివాస్ యాదవ్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి, కాలుష్య నివారణ బోర్డు ఈఈ శశికళ, కేవిఐబి ఇంచార్జి వరప్రసాద్, ఎల్ డీ ఎం. మారుతి, శ్రీనివాస్, ఇతర అధికారులు, వివిధ స్టార్టప్ కంపెనీ ప్రతినిధులు, యువత, మహిళా సంఘాలు, మరియు స్టార్టప్ వ్యవస్థాపకులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్ ,డీజిల్ ,గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలి

## సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవి చంద్ర.




**పత్తికొండ మే 16 (అఖండ భూమి న్యూస్):** ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలు భారీగా పెం చుతూ సామాన్య ప్రజలపై రవాణా రం గం కార్మికులపై పెనుబారం మోపిన న రేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా శనివారం పత్తికొండ పట్టణంలోని స్థానిక ముక్కెళ్ల,మారెళ్ళ, ఆర్ఎస్ పెండేకల్ ఆటో కార్మికుల సెంటర్ నుండి స్థానిక నాలుగు స్తంభాల కూడలి దగ్గర వరకు సిఐటియు ఆటో కార్మిక సంఘం ఆధ్వ ర్యంలో ర్యాలీ నిర్వహించి ధర్నా చేప ట్టారు.ఈ కార్యక్రమానికి సిఐటియు ఆ టో కార్మిక సంఘం నాయకులు గిరిబా బు అధ్యక్షతన వహించారు. ముఖ్యఅ తిథిగా పాల్గొన్న సిఐటియు మండల కా ర్యదర్శి ఎం రవిచంద్ర మాట్లాడుతూ న రేంద్ర మోడీ ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. పెంచిన పె ట్రోల్ డీజిల్ గ్యాస్ ధరల వల్ల పేద మ ధ్యతరగతి ప్రజలపై పెనుబారంగా మా రిందని నరేంద్ర మోడీ నియంతృత్వ ధో రణి విడనాడాలని ఒకపక్క ఆధిపత్యం కోసం యుద్ధం వల్ల అనేక దేశాలు అత లాకుతలం అవుతుంటే కనీసం యుద్ధం నివారించాలని ప్రకటన కూడా చేయక పోవడం నరేంద్ర మోడీ రాక్షసత్వానికి నిదర్శనమని గతంలో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గిన సమయంలో కూడా పేద మధ్యతరగతి కుటుంబాలకు తగ్గించ కుండా కేవలం ఆయన కనుసన్నల్లో ఆ యనకు ఆదికం తెచ్చే బడాబాబులకు మాత్రమే వెసులుబాటు కల్పించడం కో సం పెట్రోల్ డీజిల్ తగ్గించకుండా కొనసా గించడం నేడు క్రూడ్ ఆయిల్ ధరలు త గ్గినప్పటికీ ఆదాని అంబానీ లకు లాభా లు చేకూర్చడం కోసం పెట్రోల్ డీజిల్ ధర లను అమాంతం పెంచడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. న రేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం కనుసన్న ల్లో పని చేస్తున్న టిడిపి జనసేన పార్టీల అధినేతలు కూడా ఆయన అడుగులకు మడుగులు ఒత్తుతో బిజెపి ప్రభుత్వాని కి దాసోహమై రాష్ట్ర ప్రయోజనాలను ప క్కనపెట్టి సామాన్యులపై భారం పడుతు న్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించా ల్సింది పోయి బడా బాబులకు మేలు చే సే విధంగా రాష్ట్ర నాయకత్వం పనిచే యడం రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను తుంగలో తొక్కడం ఎన్నికలకు ముందు కల్లిబల్లి మాటల్లో చెప్పిన చంద్రబాబు ప వన్ కళ్యాణ్ నేడు ప్రజల శ్రేయస్సును పూర్తిగా పక్కన పెట్టి నరేంద్ర మోడీకి దా సోహమై ప్రజల జీవితాలతో చెలగాట మాడటం ప్రజలు గమనిస్తూనే ఉన్నా రని రాబోయే రోజుల్లో నరేంద్ర మోడీ ప్ర భుత్వానికి కూటమి ప్రభుత్వంలో కొన సాగుతున్న జనసేన టిడిపి అధికారాన్ని కూల్చడానికి ప్రజలు కార్మికులు కర్షకు లు సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చ రించారు.చంద్రబాబు నాయుడు ధరలు పెంచడంపై మాట్లాడడం పోయి ఒక్కరో జు కాన్వాయ్ నిలపదలో చేయడం వల్ల ఏమీ ఒరగదని దేశంలో నరేంద్ర మోడీ ఒంటెద్దు పోకడను నివారించాలంటే చంద్రబాబు నాయుడు నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఇచ్చిన మద్దతును ఉప సంహరించుకుని రాష్ట్ర ప్రయోజనాల కోసం పనిచేయాలని జనసేన పార్టీ అధి నేత జనం కోసం పనిచేయాలని కేవలం నరేంద్ర మోడీ కోసం పనిచేయడం మా నేయాలని ఆంధ్రప్రదేశ్ ను సుభిక్షంగా ఉంచాలంటే వెంటనే నరేంద్ర మోడీ ప్ర భుత్వానికి మద్దతు ఉపసంహరించు కోవాలని ఆయన తెలిపారు.వెంటనే పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించకుంటే సిఐటియు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మిక సంఘం నా యకులు రంగస్వామి,అభిరామ్,శివరా జు,ప్రసన్న,కుమార్,కళ్యాణ్,బాలు,రఘు,సుధాకర్,నూరి, జయప్రకాష్, సుద ర్శన్, కాశి,తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్, సి.ఎన్.జి గ్యాస్ ధరలను ఉపసంహరించాలి

## సిపిఐ ఆధ్వర్యంలో ఆటోను తాళ్లతో లాగుతూ నిరసన,రాస్తారోకో..




**దేవనకొండ మే 16 (అఖండ భూమి న్యూస్):** కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వాణిజ్య గ్యాస్, సిఎన్‌జి గ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే మద్దిలేటి శెట్టి, సిపిఐ మండల కార్యదర్శి ఎం. నరసరావు లు డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ ఆధ్వర్యంలో పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని కోరుతూ సిపిఐ కార్యాలయం నుండి ఆటోలను తాళ్లతో లాగుతూ స్థానిక బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవల 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే నరేంద్రమోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు పెట్రో ధరల భారం కానుకగా ఇచ్చిందన్నారు. ప్రతిసారీ ఎన్నికలకు ముందు ఒక మాట, ఎన్నికలు ముగియగానే మరో మాట మోడీ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందన్నారు. నేటి ఉదయం నుండి పెట్రోల్, డీజిల్, సిఎన్‌జి గ్యాస్ ధరలను విపరీతంగా పెంచేస్తూ, తక్షణమే అమలయ్యేలా ప్రకటన చేసిందన్నారు.ఎపీలో పెట్రోల్‌పై రూ.3.29లు, డీజిల్‌పై రూ.3.14లు, సిఎన్‌జి గ్యాస్ కిలో ధరపై రూ.2లు పెరిగాయన్నారు. ఇటీవలనే వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను రూ.993 లు పెంచి, ప్రజలపై గుదిబండ మోపింది. ఆయా ధరల భారం ప్రత్యక్షంగా ఒకపక్క, పరోక్షంగా మరోపక్క ప్రజలపై పడుతుందన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదల రవాణారంగంపై పడి జనజీవనం అస్తవ్యస్తమయ్యే ప్రమాదముందన్నారు. ప్రయాణ ఖర్చులు మరింత భారమవుతాయి. నిత్యవసర వస్తువుల ధరలతోసహా పలు వస్తువుల ఆకాశాన్నంటుతాయి. అసలే అప్పులు చేసి పంటలు సాగుచేస్తున్న రైతుల పరిస్థితి అగమ్యగోచరమవుతుందన్నారు. రెక్కాడితేగాని డొక్కాడని పేదల పరిస్థితి మరింత దయనీయంగా మారుతుంది. ప్రజల ఆదాయం పెరగకుండా, ఖర్చు విపరీతమై అప్పుల బాధలు వెన్నాడుతాయి. పెట్రో ఉత్పత్తులపై పన్నులు, సుంకాలు తగ్గించుకోవడం వంటి ప్రత్యామ్నాయ మార్గాలను వదలిపెట్టి, ప్రజలపై భారాలు మోపడమే లక్ష్యంగా మోడీ సర్కార్ పాలన సాగించడం విచారకరం. తక్షణమే పెంచిన పెట్రోల్, డీజిల్, సిఎన్‌జి గ్యాస్ ధరలను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు.పెంచిన పెట్రోల్, డీజిల్, వాణిజ్య గ్యాస్, సిఎన్‌జి గ్యాస్ ధరలను వ్యతిరేకిస్తున్నామన్నారు. భవిష్యత్తు లో సిపిఐ చేపట్టే నిరసన కార్యక్రమాలలో అన్ని వర్గాల ప్రజానీకం పాల్గొని కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత విధానాలు, చర్యలను నిరసించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ప్రజాసంఘాల నాయకులు వై శేఖర్ రవి రామాంజనేయులు కండప్ప బాలాజీ నరసింహులు బజారి భాస్కర్ వీరాంజనేయులు శంకర్ ఆటో కార్మికులు రాజన్న బాబు అబ్దుల్లా రసీదు లక్ష్మణస్వామి విజయ్ కోదండ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి

## సిఐటియు,వ్యవసాయ కార్మిక సంఘం




**దేవనకొండ, మే 16 (అఖండ భూమి న్యూస్):** పేదలకు పెనుబారం కానున్న పెట్రోల్ డీజిల్ ధరల పెంపును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్, సిఐటియు మండల కార్యదర్శి ఎం అశోక్ లు డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ ,డీజిల్ మరియు గ్యాస్ పై పెంచిన ధరలకు నిరసనగా సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆయా సంఘాల కార్యకర్తలు స్థానిక సీఐటీయూ కార్యాలయం నుండి ర్యాలీగా వచ్చి స్థానిక బస్టాండ్ నందు రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు యూసుఫ్ భాష అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ దేశంలో ఇప్పటికే అంతంతమాత్రంగా ఉన్న పేదలు, మధ్యతరగతి వర్గ ఆర్థిక పరిస్థితికి మరింత తూట్లు పొడిచే విధంగా కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు డీజీలు గ్యాస్ ధరలు ఉన్నాయని కార్పొరేట్ సంస్థల అధిపతుల సేవలో తరించే కేంద్ర ప్రభుత్వం పేదల జేబులో కు చి పొడుస్తుందని విమర్శించారు పేదల కష్టార్జితాన్ని పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతుందని విమర్శించారు ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం పెట్రోల్ డీజిల్ ధరలుభారీగా పెంచుతూ ప్రజల పై పెనుబారం వేసిన కేంద్ర ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు మాయమాటల తో ప్రజలను ఎల్లాకాలం మోసం చేయలేరని ఎప్పుడో ఒకసారి ప్రజలు వారి నిజస్వరూపం తెలుసుకుంటారని పేర్కొన్నారు, పెట్రోల్ డీజిల్ ధరలు కేవలం రవాణా రంగం మీదే కాకుండా ప్రజల జీవన అవసరాలపై తీవ్ర ప్రభావం చెప్తుందని పేర్కొన్నారు రష్యా నుండి చౌకగా వచ్చేటువంటి ఆయిల్ కొనుగోలు కాదని పెద్ద ఎత్తున సుంకాలతో కూడిన అమెరికా ఆయిల్ ను కొనుగోలు చేయడంలోనే కేంద్ర ప్రభుత్వ వైఖరి తెలుస్తుందని పేర్కొన్నారు ఎన్నికలు అయిన వెంటనే ఇంత భారీగా పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడం చూస్తుంటే ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమా పెట్టుబడిదారుల ప్రభుత్వమా ప్రజలు ఆలోచించాలని వారు అన్నారు పెరిగే ధరల వల్ల రవాణా రంగం సంక్షోభంలోకి నెట్టబడుతుందని వీటివల్ల ఆటోలు, నాలుగు చ చక్రాల గూడ్స్ బండ్లు ,లారీలు నమ్ము కొని బ్రతుకుతున్న వారి పరిస్థితి అగమ్యగోచరంగా తయారవుతుందని ప్రభుత్వం తక్షణమే పెరిగిన ధరలను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు నాగేంద్ర,రామాంజనేయులు, బలరాముడు, రాయుడు, రాముడు,మహేష్,పాండు తిమ్మప్ప,బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇష్ట కామేశ్వరి దేవాలయంలో నేనావత్ అశోక్ నాయక్ ఆధ్వర్యంలో ఉచితంగా బియ్యం పంపిణీ



**యర్రగొండపాలెం మే 16 (అఖండ భూమి న్యూస్):** శనివారం రోజు పాలుట్ల గ్రామపంచాయతీ నందు ఇష్ట కామేశ్వరి దేవాలయంలో లాయర్ నేనావత్. అశోక్ నాయక్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం ఉచితంగా ఇచ్చిన న్యాయవాది..నేనావత్ అశోక్ నాయక్ మరియు కాకర్ల రంగనాథ్ 25 కిలోల బియ్యం.ప్రతి సంవత్సరం పేదలకు, గిరిజన లకు, వృద్ధులకు,వికలాంగులకు ఆర్థిక సహాయం సరుకులు బియ్యం పంపిణీ చేస్తూ మానవత్వం చాటుకుంటున్న మార్కాపురం జిల్లా మార్కాపురం గిరిజన బిడ్డ లాయర్ నేనావత్. అశోక్ నాయక్, వారి బాగోగులు పరిస్థితులు తెలుసుకుంటూ సహాయం అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇష్టకామేశ్వరి దేవాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్రా , స్వర్ణ ఆంధ్రా







**పుల్లలచెరువు మే 16 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువు మండలంలోని ఇసుకత్రిపురారం గ్రామ పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం ను యర్రగొండపాలెం నియోజక వర్గ ఇంచార్జ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు పుల్లల చెరువు మండల కన్వీనర్ పోట్ల గోవిందు నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఇసుక త్రిపురారంలో ప్రజలతో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పుల్లల చెరువు మండల కన్వీనర్ పోట్ల గోవిందు మాట్లాడుతూ ,ఇళ్లతో పాటు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ఒక వ్యక్తి పరిశుభ్రంగా ఉంటే వారి కుటుంబం కూడా పరిశుభ్రంగా ఉంటుందని తద్వారా సమాజమంతా శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంటుందని ఆయన తెలిపారు. చెత్తను ఎక్కడబడితే అక్కడ పడవేయడం వలన దోమలు, ఈగలు పెరిగి వ్యాధులు సంక్రమిస్తాయని, తడి,పొడి చెత్తలను వేరు చెసి చెత్త డబ్బాలలో వేయాలన్నారు. వీధులు పరిశుభ్రంగా ఉండేలా చూడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు .మల విసర్జన బయట చేయకుండా ఇళ్లలో టాయిలెట్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు.ప్రజలందరూ ఇంటితో పాటు పరిస రాలను,సైడు కాలు వలు, మురుగుకాలువలను ప్రతిరోజు శుభంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరు శుభ్రత పాటించి ఆరోగ్యకరమైన జీవనం సాగిం చవచ్చన్నారు. రోజు క్లాప్ మిత్రులకు తడి చెత్త పొడి చెత్త అందించాలన్నారు ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు మండల పార్టీ అధ్యక్షులు పోట్ల గోవిందు , ఎం పి డి వో ఎం.మరియదాసు , ఏ పి ఓ పి.మోషే , కూటమి నాయకులు గద్దె మల్లయ్య మాదినీది బ్రహ్మయ్య,సురబతునివెంకటేశ్వర్లు ,, స్.సుబ్బారాయుడు , స్.రాముడు ,కార్లకుంట వెంకటేశ్వర్లు, శ్యామ్,మరియు ఉపాధి సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో శనైశ్చర జయంతి పూజలు




**అనంతపురం ( ఎబి నెట్వర్క్ ) మే 16 (అఖండ భూమి న్యూస్):** శనైశ్చర జయంతి ని పురస్కరించుకొని సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో తపోవనం లోని శివ శక్తీ సాయి దేవాలయం లో శనివారం నాడు శనేశ్వరునికి ఉదయం పంచామృత అభిషేకం, శనికి ప్రీతికరమైన నల్ల నువ్వులతో తిలతైలాభిషేకం, నువ్వులు తో కలిపి ప్రత్యేక అర్చన, నువ్వులతో చేసినటువంటి ప్రత్యేక పిండి వంటలను స్వామి వారికి ప్రసాదం గా సమర్పించి దేవరకొండ బాలాజీ శర్మ పర్యవేక్షణలో పూజలు నిర్వహిచారని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ తెలిపారు అతి శిగ్రంగాశనేశ్వరుని అనుగ్రహం పొందుట కొరకు,జాతక రిత్య, గోచర రిత్య, శని దశ, అంతర దశ, అష్టమ శని, అర్దాస్టమ శని, ఎలానినాటి శని ప్రభావం ఉన్న వారు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి, దేవాలయం ఎదుట అన్న ప్రసాదాన్ని అందచేసారు. ఈ కార్యక్రమనికి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ మాతృమూర్తి రుక్మిణి, ఆర్థిక సాయం చేసారు. ఈ కార్యక్రమం లో ఆలయ ధర్మ శ్రీరాములు,దేవేంద్ర, సాయి ట్రస్ట్ సభ్యులు,తదితరులు, పాల్గొన్నారు.

# పోక్సో చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహ న అవసరం.జడ్జి జోష్ణ దేవి

## లైంగిక వేధింపుల నుంచి రక్షణకు చట్టా లపై పట్టుండాలి.

## గ్రామాల్లో చైతన్యం తేవడంలో అంగన్ వాడీలదే కీలక పాత్ర.








**పత్తికొండ మే 16 (అఖండ భూమి న్యూస్):** సమాజంలో బాలికలు,మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు,వేధింపు లను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ 'పో క్సో' (గూజూూ) చట్టాలపై కనీస అవగా హన కలిగి ఉండాలని పత్తికొండ జూని యర్ సివిల్ జడ్జి,మండల న్యాయ సే వాధికార సంస్థ చైర్మన్ జోష్ణ దేవి,పిలు పునిచ్చారు.శనివారం పత్తికొండ మండ ల పరిషత్ అభివృద్ధి అధికారి సమావేశ భవనంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ ఉద్యో గులకు,సూపర్‌వైజర్లకు పోక్సో చట్టంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహిం చారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సీనియర్ సివిల్ జడ్జి న్యాయ మూర్తి జోష్ణ దేవి మాట్లాడుతూ.చట్టా లపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండటమే మహిళలకు,బాలలకు శ్రీరా మరక్ష అని పేర్కొన్నారు.ముఖ్యంగా గ్రా మీణ ప్రాంతాల్లో పోక్సో చట్టం పట్ల ప్రజ ల్లో అవగాహనలో పించిందని,దీనివల్ల బాధితులకు సకాలంలో న్యాయం జర గడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రా మాల్లోని తల్లులతో,చిన్న పిల్లలతో నిరం తరం మమేకమై ఉండే అంగన్‌వాడీ టీ చర్లు,సిబ్బంది ఈ విషయంలో ప్రధాన బాధ్యత తీసుకోవాలని జడ్జి సూచించా రు.గ్రామీణ ప్రాంత ప్రజల్లో న్యాయ చైత న్యం తీసుకురావడానికి అంగన్‌వాడీలు ఒక వారధిలా పనిచేయాలన్నారు. బాల లపై జరిగే అకృత్యాలను ఎలా గుర్తించా లి,చట్టపరంగా ఎలా ముందుకు వెళ్లాలి అనే విషయాలను గ్రామాల్లోని ప్రతి ఇం టికీ చేరవేయాలని ఆమె కోరారు.బాల్య వివాహాలను అరికట్టడంలో అంగన్వాడీ లదే కీలక బాధ్యతని ఆమె అన్నారు అ లాగే సైబర్ నేరాలపై మహిళలు బాలి కలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ. లలిత,ఎంపీడీవో కవిత,అర్బన్ సిఐ.జ యన్న ఐసిడిఎస్ సూపర్ వైజర్లు,మం డల పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్త లు,న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమావాస్య ప్రత్యేక పూజలు.. భక్తి పారవశ్యంలో మునిగిన వెల్దుర్తి పట్టణం







**వెల్దుర్తి మే 16 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో శనివారం అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడగా, స్వామివారికి అభిషేకం, అర్చన, ఆకు పూజ, విశేష అలంకరణలు వైభవంగా చేపట్టారు. అనంతరం మహా మంగళహారతులు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా నిర్వహించిన భజన కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. "జై శ్రీరాం", "అంజనేయ స్వామికి జై" నినాదాలతో ఆలయ పరిసరాలు మారుమోగగా, భక్తులు భక్తి పరవశ్యంలో మునిగి తేలారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించి పెద్ద ఎత్తున భక్తులకు ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లలిత పీఠాధిపతి మేడ సుబ్రహ్మణ్యం ఆధ్యాత్మిక ప్రవచనాలు చేస్తూ, "అమావాస్య రోజు భక్తితో చేసే హనుమాన్ ఆరాధన మనసుకు ధైర్యం, కుటుంబానికి శాంతి, జీవితానికి సానుకూల శక్తిని అందిస్తుంది. భగవంతునిపై విశ్వాసం కలిగి ధర్మమార్గంలో నడిస్తే కష్టాలు తొలగిపోతాయి" అని తెలిపారు. అలాగే గురుస్వామి రామాంజనేయులు మాట్లాడుతూ, "హనుమంతుడు భక్తికి ప్రతీక. సేవాభావం, నిజాయితీ, ధైర్యం ప్రతి మనిషి జీవితంలో ఉండాలని స్వామివారి ఆశీస్సులు సూచిస్తున్నాయి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో హనుమాన్ జంక్షన్ వ్యవస్థాపకులు, పీఠాధిపతి, గురుస్వామి రామాంజనేయులు, బొమ్మిరెడ్డిపల్లి భీమలింగేశ్వర స్వామి దేవస్థాన ధర్మకర్తలు, పూడూరు లక్ష్మిరెడ్డి, బొమ్మిరెడ్డిపల్లె శ్రీశ్రీశ్రీ నారాయణస్వామి ఆలయ పూజారి వెంకటేశ్వర్లు, అభయాంజనేయ స్వామి భక్తులు, సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జ్ శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు



**త్రిపురాంతకం మే 16 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం పట్టణంలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యాలయం నుండి జూనియర్ కాలేజీ వరకు పరిసరాలను పారిశుధ్య కార్మికులతో కలిసి స్వయంగా శనివారం పరిశుభ్రం చేసిన లియర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు మరియు కూటమి నాయకులు. అనంతరం త్రిపురాంతకం మండలంలోని 24 పంచాయతీలకు 42 నూతన మూడు చక్రాల రిక్షాలను ఎరిక్షన్ బాబు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. పరిశుభ్రమైన గ్రామాలు ఆరోగ్యవంతమైన సమాజం లక్ష్యంగా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, పారిశుధ్య కార్మికులకు ప్రోత్సాహం అందిస్తున్న ఎరిక్షన్ బాబు గారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పారిశుధ్య కార్మికులు, కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఐటీయు ఆధ్వర్యంలో పోస్టర్ల ఆవిష్కరణ

"ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ"రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి.



**బెల్లంపల్లి మే 16(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ సీఐటీయు ఆధ్వర్యంలో శనివారం బెల్లంపల్లి సిఐటియు కార్యాలయం వద్ద ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ రాష్ట్ర సదస్సు పోస్టర్లను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా అబ్బోజు రమణ చల్లూరి దేవదాస్ మాట్లాడుతూ..కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై మే 17వ తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రం, బాగులింగంపల్లి,హైదరాబాద్ లో ఈ సదస్సు జరుగుతుందన్నారు.ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా సిఐటియు అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎలమారం కరీం మాజీ ఎంపీ హాజరౌతున్నారన్నారు.ఈ సదస్సుకు మీ జిల్లాలోని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు,పరిశ్రమలలో పనిచేస్తున్న ఉద్యోగులు,కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రమణ దేవదాస్, రవీందర్,సుమన్ కమల్ తదితరులు పాల్గొన్నారు...

## బి ఎల్ ఓ లకు ప్రశంసా పత్రాలు


-90 శాతం ఓటర్ మ్యాపింగ్ చేసినందుకు..

-సబ్ కలెక్టర్ బిఎల్ఓ లకు ప్రశంసా పత్రాలు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మే 16 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, భగభగ మండుతున్న ఎండని లెక్కచేయకుండా ఆర్మూర్ మండలంలో 13, 14, 15, 16, 18, 19, 65 పోలింగ్ స్టేషన్లలో బి ఎల్ ఓ లు ఫ్రీ ఎస్ఐఆర్ ఓటర్ లిస్ట్ మ్యాపింగ్ లో 90 శాతానికి పైగా ఓటర్ల యొక్క మ్యాపింగ్ ను పూర్తి చేసిన సందర్భంగా శనివారం సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియా ఆయన కార్యాలయంలో బిఎల్ ఓ అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సత్యనారాయణ, డిప్యూటీ తాసిల్దార్ సుజాత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్, బిఎల్వోలు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శనీశ్వరుడి ఆలయం



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మే 16 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, 13 సంవత్సరాలకు ఒకసారి వచ్చే శని అమావాస్య సందర్భంగా శనీశ్వరుడి ఆలయాలు కిటకిటలాడాయి. ముఖ్యంగా ఆర్మూర్ పట్టణంలోని గుండ్ల చెరువు హనుమాన్ వద్ద గల శనీశ్వరుడి ఆలయ దర్శనానికి భక్తులు పోటెత్తారు. పట్టణ ప్రజలే కాకుండా పరిసర ప్రాంతాల ప్రజలు తరలివచ్చి శనీశ్వరుడిని దర్శించుకొని శని అమావాస్య పూజలు నిర్వహించారు. హనుమాన్ ఆలయ కమిటీ వారు దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## గాంధీజీ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే...!

కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం మే 16 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మున్సిపాలిటీ కి చెందిన గాంధీజీ విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి 588/600 మార్కులతో కారింగు దీక్షిత మునుగోడు నియోజకవర్గం మొదటి ర్యాంకును సాధించినందులకు గాను మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి శాలువా కప్పి, పుష్పగుచ్ఛమును అందించి ఘనంగా సన్మానించి, అభినందించారు..అలాగే 580 మార్కులు సాధించిన శిరంశెట్టి అక్షరను, 579 మార్కులు సాధించిన కందుల దివ్యను,575 మార్కులు సాధించిన తుమ్మల జయశ్రీని, 573 మార్కులు సాధించిన ఆలేటి శిరీషను, 572 మార్కులు సాధించిన భూతరాజు ఐశ్వర్యను, 571 మార్కులు సాధించిన నారాబోయిన కుమార స్వామి నీ అభినందించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ గాంధీజీ విద్యాసంస్థలు గత సంవత్సరం 590 మార్కులతో జిల్లా మొదటి ర్యాంకులు సాధించి, మళ్లీ ఈ సంవత్సరం కూడా 588 మార్కులను సాధించి మునుగోడు నియోజకవర్గం లో మొదటి స్థానంలో ఉండడం గర్వకారణం అని అన్నారు..విద్యార్థులందరూ బాగా కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, పుట్టిన ఊరుకు, కన్న తల్లిదండ్రులకు, చదివిన పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు..విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తున్న గాంధీజీ విద్యాసంస్థల యాజమాన్యంను, ఉపాధ్యాయ బృందంను అభినందించారు..ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు...

## గాంధీజీ విద్యార్థులను అభిదించిన : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి...!



**ప్రతినిధి కురుపాటి గణేష్ నాంపల్లి మే 16 (అఖండ భూమి న్యూస్):** పదవ తరగతి ఫలితాలలో గాంధీజీ విద్యార్థులు నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం నాంపల్లి మండలంలో ప్రథమ ర్యాంకులు సాధించిన కర్నాటి భువన, వల్లపు శ్రీజ లను మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి హైదరాబాద్లోనీ తన నివాసంలో విద్యార్థులను శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించి అభినందించారు..భువన సాధించిన ఈ విజయం పై ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో గాంధీజీ పాఠశాల చైర్మన్ కోడి శ్రీనివాస్, పాఠశాల డైరెక్టర్లు కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు...

## దోమకొండలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆశబోయిన శ్రీనివాస్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 16 (అఖండ భూమి న్యూస్):** దోమకొండ మండల కేంద్రానికి చెందిన ఆరుగురికి రూ.2,14,500 ఆర్థిక సహాయం షబ్బీర్ అలీ సహకారంతో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ఆశ బోయిన శ్రీనివాస్, సర్పంచ్ ఐరేని నరసయ్య లు చెక్కుల పంపిణీ చేశారు. శనివారం సీఎం సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి చెక్కులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మొత్తం ఆరుగురు లబ్ధిదారులకు రూ.2,14,500 విలువైన చెక్కులను స్థానిక ప్రజా ప్రతినిధులు అందజేశారు. దోమకొండ గ్రామానికి చెందిన ఐదుగురికి, గొట్టుముక్కుల గ్రామానికి చెందిన ఒకరికి చెక్కులు పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆశబోయిన శ్రీనివాస్ తెలిపారు. లబ్ధిదారులలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నల్లపు రమేష్కు రూ.60,000, లింగ సక్కుబాయికి రూ.60,000, దూకుడు బాలరాజుకు రూ.32,000, నాగయ్యకు రూ.19,000, శ్రీధర్ బండారికి రూ.23,500, మల్లారెడ్డికి రూ.20,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందని పేర్కొన్నారు. షబ్బీర్ అలీ సహకారంతో లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి చెక్కులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ తీగల తిరుమల గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి,పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, ఏఎంసీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, శంకర్ రెడ్డి, అబ్రబోయిన రాజు, నయీమ్, నేతల మల్లేశం, పెద్దిరెడ్డి సిద్ధారెడ్డి, షమ్మీ, మరి శేఖర్, నర్సింలు,రవి, మహమ్మద్, నిమ్మ బాలరాజు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## లంచ్ బాక్స్‌తో సచివాలయానికి.. సాధారణ ఉద్యోగిలా సీఎం విజయ్ సరికొత్త పంథా..!

సమయపాలనతో ఆకట్టుకుంటున్న సీఎం..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 16 (అఖండ భూమి న్యూస్):** తమిళనాడు రాజకీయాల్లో చారిత్రక విజయం సాధించి, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నటుడు సి. జోసెఫ్ విజయ్, తన విలక్షణమైన పనితీరుతో వార్తల్లో నిలుస్తున్నారు. ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచే ఆయన అనుసరిస్తున్న క్రమశిక్షణ, సమయపాలన రాష్ట్ర అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఓ సాధారణ ప్రభుత్వ ఉద్యోగి మాదిరిగా ఆయన వ్యవహరిస్తున్న తీరుపై ఉన్నతాధికారులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు. మే 10న ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విజయ్ ప్రతిరోజూ నిర్దేశిత సమయానికి పావుగంట ముందే చెన్నైలోని సెయింట్ జార్జ్ కోటలో ఉన్న సచివాలయానికి చేరుకుంటున్నారు. ఇంటి నుంచి స్వయంగా లంచ్ బాక్స్ తెచ్చుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు. భోజన విరామ సమయంలో కూడా తన ఛాంబర్‌కే పరిమితమై, భోజనం ముగించి వెంటనే తిరిగి విధుల్లో నిమగ్నమవుతున్నారు.

## మే 20వ తేదిన దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 16 (అఖండ భూమి న్యూస్):** ఆన్లైన్ ఫార్మసీల ధోరణికి నిరసనగా మే 20న దేశవ్యాప్త మెడికల్ షాపుల బంద్ కు ఏ ఐ ఓ సి డి పిలుపునిచ్చింది.ఈ సమ్మెలో భాగంగా సుమారు 12.40 లక్షల దుకాణాలు మూతబడనున్నాయి.నిబంధనలకు విరుద్ధంగా,ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మడం,భారీ డిస్కౌంట్లతో చిరు వ్యాపారుల పొట్ట కొట్టడాన్ని అసోసియేషన్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా ఆన్లైన్ అమ్మకాలను నియంత్రించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## టీటీడీ ఇన్నోవా కారు విరాళం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 16 (అఖండ భూమి న్యూస్):** తిరుమల చెన్నైకు చెందిన పోసన ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎండీ శ్రీ మగేష్ సుందర్ శుక్రవారం టీటీడీకి రూ.40 లక్షలు విలువచేసే టోయోటా ఇన్నోవా హైక్రాస్ వి.జెడ్ మోడల్ కారును విరాళంగా అందించారు. ఈ మేరకు దాత శ్రీవారి ఆలయంలో ముందు కారుకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథంకు కారు తాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ డీఐ శ్రీ కృష్ణయ్య పాల్గొన్నారు. టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల అధికారిచే జారీ.

## 9, 10 తరగతులకు త్రిషాభా విధానం: సీబీఎస్ఈ




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 16 (అఖండ భూమి న్యూస్):** సిబిఎస్ఇ కీలక నిర్ణయం తీసుకుంది. నూతన జాతీయ విద్యా విధానం (ఎన్ ఈ పి) మార్గదర్శకాల ప్రకారం జులై 1వ తేదీ నుంచి 9, 10 తరగతుల్లో త్రిభాషా విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు తెలిపింది. విద్యార్థులు చదివే మూడు భాషల్లో.. రెండు విధిగా భారతీయ భాషలై ఉండాలి. బహుభాషలపై విద్యార్థులకు అవగాహన, పట్టు పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు బోర్డు పేర్కొంది. 10వ తరగతిలో మూడవ భాషకు పరీక్ష ఉండదని.. అంతర్గత మూల్యాంకనం, సర్టిఫికెట్ కోసం ఉత్తీర్ణత సాధించాలని పేర్కొంది.

## రాంపూర్ లో మన ఊరు మన భద్రత మన బాధ్యత




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మే 16 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మండలంలోని రాంపూర్ గ్రామంలో సిఐ సత్యనారాయణ గౌడ్ మన ఊరు మన భద్రత మన బాధ్యత అనే కార్యక్రమాన్ని నిర్వహించి ట్రాఫిక్ నియమాలు, మత్తు పదార్థాలు, సైబర్ నేరాల అవగాహన పై శనివారం అవగాహన కల్పించి మాట్లాడారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలని మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వాట్సాప్ గ్రూపులో వచ్చిన అనుమానిత లింకులను ఓపెన్ చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లావణ్య రాజేందర్, వార్డు సభ్యులు, ఐకెపి మహిళా సంఘాలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో »»A.I."పై సదస్సు

– విద్యా వారోత్సవాలలో భాగంగా కృత్రిమ మేధస్సు పై అవగాహన

– 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ఆరో రోజు కార్యక్రమాలు

ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్



**బెల్లంపల్లి మే 16(అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న"ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కళాశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న"విద్యా వారోత్సవాల్లో" భాగంగా ఆరో రోజు అయిన శనివారం ఉదయం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో "ఏఐ"పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో సాంకేతికతను పరుగులు పెట్టిస్తున్న ఏఐ-ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(కృత్రిమ మేధా)విద్యా వ్యవస్థలోనూ విప్లవాత్మకమైన మార్పులు తీసుకురానున్నట్లు పేర్కొన్నారు.

### భవిష్యత్తులో "ఏఐ"ది కీలకపాత్ర

విద్యా వారోత్సవాలలో భాగంగా చేపట్టిన ఏఐ ప్రత్యేక సదస్సులో పలువురు వక్తలు చాలా విషయాలు వెల్లడించారు. విద్యా వ్యవస్థలోనే కాకుండా ప్రతి రంగంలో కూడా ఏఐ కీలకపాత్ర పోషించనుందని తెలిపారు.క్షణంలో ఎన్నో పనులు చేయగలిగిన ఏఐని ప్రతి ఒక్కరు ఉపయోగించేందుకు ఆసక్తి చూపిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్,వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు,అధ్యాపకులు, సూపరింటెండెంట్,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## డెంగ్యూ పై నిర్లక్ష్యం ప్రాణాంతకం

-వైద్యురాలు డాక్టర్ మానస..





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మే 16 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గోవింద్ పెట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మానస ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది నివారణ ర్యాలీ నిర్వహించగా, పెర్కిట్ (ఏ) ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం లో సూపర్వైజర్ అనసూయ, ఆరోగ్య కార్యకర్త శాంత ఎస్తేర్ రాణి ఆశ కార్యకర్తలు, ప్రజలతో కలిసి డెంగ్యూ నివారణ పై శనివారం ర్యాలీని నిర్వహించారు. వర్షాకాలంలో దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ మానస సూచించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిలవకుండా చూసుకోవాలని, వారానికి ఒకరోజు ఫ్రైడే ను డ్రై డే గా పాటించాలని తెలిపారు. జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వాసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలన్నారు. డెంగ్యూ పాజిటివ్ వస్తే జిల్లా ఆసుపత్రిలో ఎలిసా పరీక్షలు చేస్తారని అన్నారు. ఈ ర్యాలీలో సిహెచ్ఓ కృష్ణమూర్తి, హెచ్ఈఓ సాయన్న, పిహెచ్ఎన్ ఆనవాల, నర్సింగ్ ఆఫీసర్ తరంగిణి, ఫార్మసిస్ట్ లక్ష్మణ్, ల్యాబ్ టెక్నీషియన్ మాజీద్, ఆరోగ్య కార్యకర్తలు శోభ, వాణిశ్రీ, ఆశ కార్యకర్తలు వకుల, సంతోష, కవిత, నరసవ్వ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు బదిలీల్లో పారదర్శకతకు పెద్దపీట

కౌన్సిలింగ్ ద్వారా 09 మంది హెడ్ కానిస్టేబుళ్లకు పోస్టింగ్‌లు..

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 16 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది బదిలీల ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించారు. కరీంనగర్ ,రాజన్న సిరిసిల్ల జిల్లాల నుంచి కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొంది కామారెడ్డి జిల్లాకు బదిలీపై వచ్చిన 09 మంది హెడ్ కానిస్టేబుళ్లకు కౌన్సిలింగ్ , సీనియారిటీ పద్ధతిలో పోస్టింగ్‌లను కేటాయించారు. వారితో జిల్లా ఎస్పీ వివరంగా మాట్లాడి వారి ప్రాధాన్యతలను తెలుసుకుని, విల్లింగ్ స్టేషన్లు, జీవిత భాగస్వామి ఉద్యోగ స్థానం (స్పౌస్), సీనియారిటీ, ఆరోగ్య పరిస్థితులు ,సర్వీస్ రికార్డును పరిగణనలోకి తీసుకుని కౌన్సిలింగ్ ద్వారా బదిలీల ప్రక్రియను పూర్తి చేశారు. అదేవిధంగా వారి పిల్లల విద్యాభ్యాసం గురించి కూడా ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ, పారదర్శకమైన బదిలీలు సిబ్బందిలో విశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా బాధ్యతాయుత విధులకు బలమైన పునాదిగా నిలుస్తాయని అన్నారు. పోలీసు సిబ్బంది క్రమశిక్షణ, నిబద్ధత, నిజాయితీతో విధులు నిర్వహిస్తూ ప్రజల్లో పోలీసు శాఖపై విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. పోలీసు అధికారిగా నైతిక విలువలు, సేవాభావం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, విధుల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకుని ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఎస్పీ దిశానిర్దేశం చేశారు. కొత్తగా పోస్టింగ్‌లు పొందిన హెడ్ కానిస్టేబుళ్లు తమ విధి ప్రాంతాల్లో అంకితభావంతో పనిచేసి జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె. నరసింహారెడ్డి, జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు , పరిపాలనా సిబ్బంది పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై బీఎస్పీ ఆగ్రహం

ప్రజల గోడు చంద్రబాబు, పవన్‌కు వినపడట్లేదా?

మోడీ ఎన్నికల హామీలు విస్మరించి ప్రజలపై భారాలు మోపుతున్నారు

ధరల పెంపుతో పేద, మధ్యతరగతి జీవనం సంక్షోభంలోకి వెళ్లిందన్న జుత్తుక నాగేశ్వరావు



**జగ్గంపేట మే 16 (అఖండ భూమి న్యూస్):** దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలను వరుసగా పెంచుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం మోపుతోందని బహుజన్ సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అడ్వైజర్ మరియు జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ జుత్తుక నాగేశ్వరావు తీవ్రంగా ఖండించారు. పెరుగుతున్న ఇంధన ధరలపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించకపోవడం బాధాకరమని విమర్శించారు. జగ్గంపేటలోని బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజల రక్తాన్ని పిండి కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే విధంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తోందని మండిపడ్డారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల ప్రభావం కేవలం వాహనదారులకే పరిమితం కాకుండా సామాన్య ప్రజల జీవన విధానంపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. రవాణా ఖర్చులు పెరగడంతో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, పేద మరియు మధ్యతరగతి ప్రజలు జీవనం సాగించడం కష్టసాధ్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు వ్యవసాయ ఖర్చులు భారీగా పెరిగి పంటల సాగు భారంగా మారిందని, ఆటో కార్మికులు, చిన్న వ్యాపారులు, కూలీలు, ఉద్యోగులు అందరూ ఈ ధరల పెంపుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గినా ప్రజలకు ఎలాంటి ఉపశమనం ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాలు పెంచుతూ ప్రజలను దోచుకుంటోందని ఆరోపించారు. "ప్రజల బాధలు పట్టని మోడీ ప్రభుత్వం దేశాన్ని కార్పొరేట్ పాలన వైపు నెడుతోంది. ఒకవైపు నిరుద్యోగం, మరోవైపు ధరల పెరుగుదలతో ప్రజలు తీవ్ర సంక్షోభంలో ఉన్నా కేంద్ర ప్రభుత్వం మాత్రం ప్రచార రాజకీయాల్లో మునిగిపోయింది" అని విమర్శించారు. రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. బహుజన్ సమాజ్ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఇంధన ధరలపై విధిస్తున్న అధిక పన్నులను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ పర్యటనలో స్వల్ప మార్పులు

బహిరంగ సభకు బదులు రచ్చబండ కార్యక్రమం

ఇంధన పొదుపుపై చంద్రబాబు, మోదీ పిలుపును ఆచరిద్దాం : ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**కాకినాడ జిల్లా, జగ్గంపేట మే 16 (అఖండ భూమి న్యూస్):** స్థానిక రావులమ్మ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మీడియా సమావేశం నిర్వహించారు.

ఈనెల 19వ తేదీ నాటి నారా లోకేష్ జగ్గంపేట నియోజకవర్గ పర్యటన షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు చేసినట్లు ఆయన తెలిపారు.

మార్చిన కార్యక్రమ వివరాలు:

1. ఉదయం 9:00 గంటలకు -- గుర్రంపాలెం రోడ్డులోని ఫామ్ ఆయిల్ తోటలో రైతులతో ముఖాముఖి కార్యక్రమం
2. ఉదయం 10:00 గంటలకు -- తాళ్లూరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ?52 కోట్ల మరమ్మతులకు శంకుస్థాపన
3. అనంతరం -- ఎంపిక చేసిన గ్రామంలో రచ్చబండ కార్యక్రమం
4. మధ్యాహ్నం -- పరిణయ ఫంక్షన్ హాల్‌లో ముఖ్య నాయకులతో సమావేశం, ఫోటోషూట్
5. సాయంత్రం వరకు -- పార్టీ కార్యక్రమాలు కొనసాగుతాయి



ప్రారంభంలో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేసినప్పటికీ, నారా చంద్రబాబు నాయుడు , ప్రధాని నరేంద్ర మోదీ లి ఇచ్చిన లిఇంధన పొదుపు పిలుపు మేరకు కార్యక్రమ స్వరూపాన్ని మార్చినట్లు ఎమ్మెల్యే వివరించారు. రైతులు, నాయకులు, కార్యకర్తలు సైకిళ్లు, మోటార్ సైకిళ్లపై తరలివచ్చి ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు"ఇంధనం పొదుపే -- దేశానికి మేలు" అనే నినాదంతో ప్లకార్డులు చేపట్టి ప్రచారం చేస్తూ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన టీడీపీ క్యాడర్‌కు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి కన్నబాబు , మార్కెట్ కమిటీ చైర్మన్ లిఅడపా భరత్ బాబు లి, ఆర్యవైశ్య డైరెక్టర్ లికొత్త కొండబాబు, జగ్గంపేట మండల టీడీపీ అధ్యక్షులు జీనుమణి బాబు లి, తెలుగు యువత అధ్యక్షులు లిదేవరపల్లి మూర్తి లి, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి లిరేఖా బుల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# "రైతే రాజు" నినాదంతో గండేపల్లిలో జీలుగు విత్తనాల పంపిణీ రైతు సంక్షేమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం దూసుకెళ్తోంది



**కాకినాడ జిల్లాగండేపల్లి, మే 16 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి గ్రామ రైతు సేవా కేంద్రంలో గ్రామ టిడిపి అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై రైతులకు జీలుగు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతును అన్ని విధాలా ఆదుకునే దిశగా అడుగులు వేస్తోందని అన్నారు.

కూటమి ప్రభుత్వం రైతుల కోసం చేపడుతున్న కీలక కార్యక్రమాలు:

1. సకాలంలో విత్తనాలు ు ఎరువులు: నాణ్యమైన జీలుగు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను రైతులకు సబ్సిడీపై అందజేత.
2. యాంత్రికరణ పథకం: వ్యవసాయాన్ని ఆధునికీకరించి, ఖర్చు తగ్గించి లాభసాటిగా మార్చేందుకు యంత్రాల పంపిణీ మరియు సబ్సిడీలు.
3. అన్నదాత సుఖీభవ: ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ. 20,000 ఆర్థిక సహాయం అందించి వ్యవసాయ పెట్టుబడి భారాన్ని తగ్గిస్తున్న ప్రభుత్వం.
4. సాగునీరు భరోసా: నియోజకవర్గంలో వ్యవసాయానికి శాశ్వత నీటి వనరు కల్పించేందుకు 52 కోట్ల రూపాయలతో తాళ్లూరు లిఫ్ట్ ఇరిగేషన్ మరమ్మతు పనులకు శంకుస్థాపన.

"గతంలో ఎన్నడూ లేని విధంగా రైతును కేంద్రబిందువుగా చేసుకుని పనిచేస్తున్నది ఈ కూటమి ప్రభుత్వమే. వ్యవసాయం దండగ కాదు, పండగ అయ్యేలా చేస్తాం" అని బొల్లంరెడ్డి రామకృష్ణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ, కంటిపూడి రామయ్య,వెంపాటి రాజు, ఆళ్ల సత్తిబాబు, రెడ్డి సుబ్బారావు కంటిపూడి జమ్మి, చిటికెల కన్నబాబు,యరకారెడ్డి వెంకట్ రెడ్డి, గువ్వల సతీష్, రైతు రెడ్డి దుర్గారావు, రైతులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతులు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై హర్షం వ్యక్తం చేశారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలి.పి. రామచంద్రయ్య

**పత్తికొండ మే 16 (అఖండ భూమి న్యూస్):** పెంచిన పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరల ను తగ్గించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య,జిల్లా కా ర్యదర్శి బి.గిడ్డయ్యలు డిమాండ్ చేశా రు.సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భా గంగా శనివారం పత్తికొండలో చదువుల రామయ్య భవనం నుండి వినూత్నంగా ఆటోకు తాడు కట్టి లాగుతూ నాలుగు స్తంభాల మండపం దగ్గర సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్ష తన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు ముగిసి న వెంటనే ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల పై ధరల భారం మోపటం దుర్మార్గమైన చర్య అన్నారు.పెట్రోల్ లీటర్ పై 3 రూ పాయల 29 పైసలు, డీజిల్ పై 3 రూపా యల14 పైసలు చొప్పున,వాణిజ్య సి లిండర్ పై ఏకంగా 993 రూపాయలు పెంచి ప్రజలపై గుదిబండ మోపారని ఆ గ్రహం వ్యక్తం చేశారు.పెట్రోల్,డీజిల్,గ్యా స్ ధరల పెరుగుదల కారణంగా రవాణా రంగంపై పడి,నిత్యవసర వస్తువుల ధర లు విపరీతంగా పెరిగిపోయి జనజీవనం అస్తవ్యస్తమయ్యే ప్రమాదం ఏర్పడు తుందన్నారు.నరేంద్ర మోడీ ఇంధనం పొదుపు గా వాడుకోవాలని చెబుతూనే మరోవైపు కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ లు పుట్టపర్తి సభకు ఒక్కొక్కరు ఒక్కో హెలికాప్టర్ లో రావడం, జన సమీకర ణకు ప్రభుత్వ ఖజానా నుండి రెండు వేలు బస్సులను ఉపయోగించడం ఏ మిటి అని వారు ప్రశ్నించారు. పెంచిన పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలను తగ్గించే తవరకు రాజకీయాలకతీతంగా ఉద్య మాలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఏర్ప డిందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్, డి.రాజా సాహెబ్, పత్తికొండ,తుగ్గలి మండల కార్యదర్శులు యు. కారుమం చి, సుల్తాన్, జిల్లా సమితి సభ్యులు పె ద్ద ఈరన్న,గిడ్డయ్య గౌడ్,నెట్టికంటయ్య, ప్రజా సంఘాల నాయకులు వెంకటరా మిరెడ్డి,రంగన్న,గుండు భాష,జోహారా పురం కాశి,ఎం కే. సుంకన్న, హనుమేష్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.





# పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలి. సిపిఎం




**తుగ్గలి మే 16 (అఖండ భూమి న్యూస్):** పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన తుగ్గలి లోని రాములమ్మ కట్ట ఎదుట రహదారిపై పెంచిన ధరలు తగ్గించాలని శనివారం రాస్తా రోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సిపిఎం మండల కమిటీ సభ్యుడు, సిపిఎం అనుభందిత రైతు సంఘం తుగ్గలి మండల అధ్యక్షులు రాంపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కన్వీనర్ జి.శ్రీరాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 5 రాష్ట్రాలలో ఎన్నికలు జరిగిన ఫలితాలు వెలబడిన వెంటనే పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడం చాలా అన్యాయమన్నారు. ఇది నిరుపేదలపై మోయలేని భారం మోపడం తప్ప మరొకటి కాదన్నారు. ఒక పక్క నిరుద్యోగం అమాంతం పెరిగిపోతుందన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడం వలన నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయన్నారు. కావున పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించకపోతే పేద ప్రజలను సమీకరించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరప్ప, హనుమంతు, రాము, లింగప్ప తదితరులు పాల్గొన్నారు.


# కరువు నివారణకు పశుగ్రాసాల పెంపకం 75% సబ్సిడీతో విత్తనాల పంపిణీ

పశు వైద్యాధికారి బాలకృష్ణ .



**తుగ్గలి, మే 16 (అఖండ భూమి న్యూస్):** కరువు నివారణ చర్యల్లో భాగంగా తుగ్గలి మండల పశు వైద్యశాల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా పాడి రైతులకు పశుగ్రాస విత్తనాలను 75 శాతం సబ్సిడీపై అందజేస్తున్నట్లు పశువైద్యాధికారి బాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జొన్న, మొక్కజొన్న వంటి పశుగ్రాస విత్తనాల వివిధ రకాలును రైతులకు సరఫరా చేయనున్నట్లు చెప్పారు. అలాగే బహువర్షిక పశుగ్రాసాల సాగుకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (వీ+చీ=జు+ూ) ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక ఎకరాకు రెండు సంవత్సరాల కాలానికి రూ.56 వేల వరకు ఆర్థిక సాయం పాడి రైతులకు అందించబడుతుందని తెలిపారు. ఈ పశుగ్రాస పంటల సాగు ద్వారా తక్కువ నీటితో అధిక మేత ఉత్పత్తి సాధ్యమవుతుందని చెప్పారు. పోషకాహార విలువలు గల పశుగ్రాసం అందుబాటులో ఉండటం వలన పశువుల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు పాల ఉత్పత్తి కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. కరువు పరిస్థితుల్లో పాడి రైతులకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని వివరించారు. కాబట్టి తుగ్గలి మండలంలోని పాడి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని పశు గ్రాసాల సాగు చేపట్టి, సబ్సిడీ పథకం ద్వారా విత్తనాలను పొందాలని పశుసంవర్ధక శాఖ అధికారులు కోరారు.

# సెల్ టవర్ ఎక్కి హల్ చల్ చేసిన యువకుడు



**యర్రగొండపాలెం,ఆర్ సి ఇంచార్జ్ మే 16 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలోని సెల్ టవర్ ఎక్కి గిరిజన యువకుడు హల్చల్ చేసిన ఘటన చోటు చేసుకుంది. వివరాల మేరకు పట్టణంలోని తిరుమలగిరి కాలనీకి చెందిన హనుమంతు 25(చెంచు)శనివారం నాడు పోలీస్ స్టేషన్ ఆవరణలోని సెల్ మద్యం మత్తులో సెల్ టవర్ ఎక్కి రెండు గంటల పాటు వీరవిహాంగం చేయగా స్పందించిన పట్టణ ఎస్ ఐ దేవకుమార్ వెంటనే ముందు జాగ్రత్త వహించి అగ్నిమాపక వాహనాన్ని అందుబాటులో ఉంచి,సామరష్యంగా వ్యవహరించి క్రిందకు దిగేలా చేశారు.అనంతరం స్వయంగా ఆ యువకుడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రధమ చికిత్స అందించారు. ఈ ఘటనలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ ఐ దేవకుమార్,మరియు సిబ్బందిని పట్టణం ప్రజలు అభినందించారు.

# ఉచిత ఎంసెట్ కోచింగ్ ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు



**మార్కాపురం జిల్లా స్టాఫర్ మే 16 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నియోజకవర్గంలోని విజయ్ సోషల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఎంసెట్ కోచింగ్ ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 45 మందితో 56రోజులు ఉచిత ఎంసెట్ కోచింగ్ విజయవంతంగా పూర్తి చేసింది, ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్స్,, జనరల్ డాక్టర్ జయ కృష్ణారావు,, సివిల్ సర్జన్ డాక్టర్ రాజ్ మనోజ్ కన్నా లు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని కృషి చేయాలని సూచించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో ఉచిత ఎంసెట్ కోచింగ్ నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోచింగ్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. విద్యార్థులు కూడా తమకు ఉచితంగా శిక్షణ అందించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. విజయ్ సోషల్ సర్వీస్ సొసైటీ చైర్మన్ సాంద్రపాటి విజయకుమార్ మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా పేద మరియు గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం విద్యా, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమం 45 మంది విద్యార్థులతో 56 రోజులు విజయవంతంగా పూర్తి చేసుకున్నందుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం శిక్షణ ఇచ్చిన లెక్చరర్స్, నాగార్జున, ఉమారాణి, మస్తాన్, శ్రీను, చెన్నయ్య లు విద్యార్థులకు పరీక్షలపై అవగాహన సూచనలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి వసతి ఏర్పాట్లు చేసిన ముద్ర హై స్కూల్ కరస్పాండెంట్ సుబ్బారెడ్డికి నా సొసైటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# త్రిపురాంతకం పంచాయతీ నందు తడి,పొడి వ్యర్థాల ట్రై సైకిల్స్ పంపిణి



**(త్రిపురాంతకం) మే 16 (అఖండ భూమి న్యూస్):** గ్రామాల అభివృద్ధి, పరిశుభ్రత ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఎరీక్షన్ బాబు అన్నారు. శనివారం నాడు త్రిపురాంతకం గ్రామ పంచాయతీలో గ్రామాలలోని తడి పొడి ప్రమాదకర వ్యర్థాలను తరలించేందుకు గాను మూడు చక్రాల సైకిల్స్ ను పంపిణి చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రీన్ అంబాసిడర్ల అందరికి సరిపడా రిక్షాలను ప్రభుత్వం సరఫరా చేస్తోందని,కనుక మండలంలోని అన్ని గ్రామాల క్లాప్ మిత్రాలు రిక్షాలు,డస్ట్ బిన్స్ సైతం అందుబాటులో ఉన్నాయి కనుక సిబ్బంది ఉదయాన్నే గ్రామాలలోని అన్ని వీధులు తిరిగి పరిశుభ్రంగా ఉంచాలని,సంబంధిత అధికారులు గ్రామాల పరిశు భ్రత పై దృష్టి సారించాలని కోరారు.అనంతరం త్రిపురాంతకం మండల ఎంపీడీఓ ఎం మురళి మాట్లాడుతూ అందరు పీడీఓ లు తప్పనిసరిగా ప్రతి రోజు ఫీల్డ్ కి వెళ్లి గ్రామాలను శుభ్రం గా ఉంచి ప్రజారోగ్యాన్ని కాపాడుతూ,ప్రజలు ఇబ్బంది పడకుండా కృషి చెయ్యాలని కోరారు.తదుపరి కార్యక్రమం లో భాగంగా చీపుర్లు చేతపట్టి సచివాలయం దగ్గర నుండీ,జూనియర్ కాలేజీ దాక రోడ్లను ఊడ్చటం చేశారు. ఇచ్చిన రిక్షాలను జూనియర్ కాలేజీ దగ్గర నుండీ యర్రగొండపాలెం రోడ్ దాక ర్యాలీగా సాగారు.ఈ కార్యక్రమంలో తేదేపా నాయకులు,అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, ప్రజానీకం పాల్గొన్నారు. మా త్రిపురాంతకం మండలం నికి మా ఆహ్వానం మన్నించి వచ్చి రిక్షాలు పంపిణి చేసినందుకు గౌరవ ఇంచార్జి ఎరీక్షన్ బాబు గారికి కృతజ్ఞతలు తెలియచేసారు, అదే విధంగా కార్యక్రమం లో పాల్గొన్న అందరు మండల అధికారులుఎఱ ,ాణూ కి లు, ప్రత్యేక అధికారులుకి , సచివాలయం సిబ్బంది, ప్రజా ప్రతినిధులకు ,పారిశుధ్య కార్మికులకు, ప్రజలకు, పాత్రికేయులకు ధన్యవాదములు.

# "ప్రజల మధ్యకు పాలన" మే 19న రాజపూడిలో మంత్రి నారా లోకేష్ రచ్చబండకు రంగం సిద్ధం



**జగ్గంపేట, మే 16 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఈ నెల 19న జగ్గంపేట నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో, జగ్గంపేట మండలం రాజపూడి గ్రామంలో రచ్చబండ నిర్వహణకు అనువైన స్థలాన్ని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అధికారులతో కలిసి పరిశీలించారు. స్థల పరిశీలన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు "ఇంధన పొదుపే దేశానికి మేలు" అనే సందేశంతో భారీ బహిరంగ సభను రద్దు చేసి, ప్రజలకు దగ్గరగా ఉండే రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. "ప్రజల సమస్యలు ప్రజల మధ్యే విని, అక్కడికక్కడే పరిష్కారం చూపడమే ఈ రచ్చబండ లక్ష్యం. ప్రతి పౌరుడు ఇంధనాన్ని పొదుపు చేసి దేశ భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వామి కావాలి" అని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కన్నబాబు, అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, రేఖ బుల్లి రాజు, ఉప్పలపాటి బుల్లెబ్బి ,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్, గండేపల్లి, కిర్లంపూడి సబ్ ఇన్స్పెక్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజలతో ముఖాముఖి మాట్లాడే ఈ కార్యక్రమం ద్వారా నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై మంత్రి నారా లోకేష్ నేరుగా సమీక్షించనున్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన : నల్లగొండ డీసీసీ పున్న కైలాష్ నేత...!




**ప్రతినిధి కురుపాటి గణేష్ నకిరేకల్ మే 16 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని 13వ వార్డుకు చెందిన రాపోలు ధనలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు..ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు..మృతురాలి నివాసానికి చేరుకున్న నాయకులు, ధనలక్ష్మి భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు..అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, తమ సానుభూతిని తెలియజేశారు..ఈ కష్టసమయంలో కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు..ఈ నివాళు లర్పించిన వారిలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం, డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేతలతో పాటు నియోజకవర్గ, మండల స్థాయి ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, పట్టణ ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని నివాళులు అర్పించారు.

# సొంత నిధులతో ఫీడర్ ఛానల్ కాలువ పునరుద్ధరణ...!

### ఫీడర్ ఛానల్ కాలువ పునరుద్ధరణ తో ఎలగలగూడెం, జక్కలవారి గూడెం, మునుగోడు పెద్ద చెరువుల కు నేరుగా నీరు







**ప్రతినిధి కురుపాటి గణేష్ మునుగోడు మే 16 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం మునుగోడు మండలం పలివెల గ్రామం నుండి ఎలగలగూడెం మీదుగా జక్కల వారి గూడెం చెరువు కు అక్కడి నుండి మునుగోడు పెద్ద చెరువుకు వచ్చే ఫీడర్ ఛానల్ కాలువ మట్టి,కంప చెట్లతో మూసుకుపోయి నీరు రావడానికి ఇబ్బందిగా ఉన్న విషయాన్నీ స్థానిక నేతలు మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దృష్టికి తీసుకురాగా... వెంటనే ఫీడర్ ఛానల్ కాలువను ఎంత ఖర్చైనా పునరుద్ధరించాలని వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించారు రాజ్ గోపాల్ రెడ్డి..వ్యక్తిగత సిబ్బంది స్థానిక నాయకులు కలిసి పునరుద్ధరణ పనులు ప్రారంభించారు..పలివెల గ్రామం నుండి వెలగల గూడెం చెరువు వరకు అక్కడినుండి జక్కల వారి గూడెం చెరువు వరకు అక్కడనుండి మునుగోడు పెద్ద చెరువు వరకు సుమారు 8 కిలోమీటర్ల మేర ఉన్న ఫీడర్ ఛానల్ కాలువ పూడికతోపాటు కంప చెట్లను తొలగిస్తున్నారు..ఈ పనుల వల్ల రాబోయే వర్షాకాలంలో చెరువులు నిండే అవకాశం ఉండడంతో మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు...

# ఈనెల 20న మెడికల్ షాపులు బంద్

### ఆర్మూర్ మెడికల్ షాప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మే 16 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఆన్లైన్లో ఔషధ విక్రయాలను, కార్పొరేట్ సంస్థల భారీ డిస్కౌంట్లను నిలిపివేయాలని, నకిలీ మందులను అరికట్టాలని, డాక్టర్ ప్రెస్క్రిప్షన్ ఉంటేనే మందులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆర్మూర్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 20న ఆర్మూర్ పట్టణంలోని మెడికల్ షాపుల బందు నిర్వహించాలని అసోసియేషన్ అధ్యక్షుడు గుద్దేటి మహేశ్వర్ పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ల మందుల చిట్టి లేనిదే ఆన్లైన్లో ఔషధ విక్రయాలు ఎలా చేస్తారని ప్రశ్నించారు. కార్పొరేట్ సంస్థలు భారీ డిస్కౌంట్లను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఆన్లైన్లో దొరికే స్టెరాయిడ్ వంటి మందులను, డాక్టర్ యొక్క మందుల చిట్టి ఉంటేనే అమ్మకాలు జరపాలని దేశవ్యాప్తంగా ఈనెల 20న బంద్ చేయాలని పిలుపుమేరకు ఆర్మూర్ పట్టణంలోని మెడికల్ షాపులు బందు పెట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డిమాండ్ తో కూడిన వినతిపాత్రాలను తాసిల్దార్ సత్యనారాయణ గౌడ్, సిఐ సత్యనారాయణ గౌడ్ లకు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చంద్రశేఖర్, కోశాధికారి అశోక్, ఉపాధ్యక్షుడు గోనె దామోదర్, దోండి అరుణ్, కోట నరేష్, ఆంజనేయులు, సాగర్, ఎజాజ్, ఆజం తదితరులు ఉన్నారు.

# హెచ్ఐవి నివారణలో భాగస్వాములు కావాలి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 16 (అఖండ భూమి న్యూస్):** హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వై ఆర్ జి కేర్ లింకు వర్కర్ స్కీమ్ జిల్లా రిసోర్స్ పర్సన్ గర్దాస్ సుధాకర్ కోరారు. శనివారం బీబీపేట మండల కేంద్రంలో ఆయన గ్రామ సర్పంచి ఏదుల్ల సాధ్వికతో పాటు గ్రామ పెద్దలు యువకులతో కలిశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన లింకు వర్కర్ స్కీం ద్వారా గ్రామంలో అందిస్తున్న సేవలను గురించి వివరించారు. హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కోసం గ్రామంలోని ప్రధాన కూడళ్ళలో గోడ రాతలు రాయించాలని సర్పంచిని కోరారు. హెచ్ఐవి పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. తమ సంస్థ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సేవల విజయవంతనికి అందరూ భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. హెచ్ఐవి, ఎయిడ్స్, సుఖ వ్యాధులపై మరింత సమాచారం కోసం 1097 టోల్ ఫ్రీ నెంబర్ కి డయల్ చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రమేష్, ఉప సర్పంచ్ ప్రశాంతు, లింకు వర్కర్ బాల్ కిషన్, మాజీ ఉప సర్పంచ్ సాయినాథ్, నాయకులు తేలు సత్యనారాయణ, యువకులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

## జిల్లా వైద్యులు మాధవి లత



**మాచవరం మే 16 (అఖండ భూమి న్యూస్):** కుష్టు వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అలాగే నివారణకు చర్యలు కూడా ప్రజలకు తెలియజేయాలని పల్నాడు జిల్లా లెప్రసీ వైద్యులు డాక్టర్ మాధవి లత అన్నారు. శనివారం మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సందర్శించారు ఈ సందర్భంగా ఈ సంవత్సరం ఆరోగ్య కేంద్రంలో నమోదైన లెప్రసీ కేసుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్పిటల్ లోని పలు రికార్డులను పరిశీలించారు అలాగే వార్డుల్లో రోగులకు అందుతున్న సేవలను స్వయంగా అన్న పరిశీలించారు. కుష్టు వ్యాధి అనేది అంటువ్యాధి కాదని వ్యాధి సోకిన వారిని చిన్నచూపు చూడద్దని వాళ్ళు తీసుకోవలసిన జాగ్రత్తలను ఎప్పటికప్పుడు వివరించాలని సమంత సిబ్బందికి తెలియజేశారు ఈ కార్యక్రమాల్లో వైద్యాధికారి డాక్టర్ నస్రిన్, అజయ్ హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు

# చండూరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం...!

### మన ప్రాంతం మన బాధ్యత పేరుతో బ్రోచర్ విడుదల

### ప్రజల మన్ననలు పొందుతున్న చండూరు మున్సిపాలిటీ పాలకవర్గం

**మే 16 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు..శనివారం నాడు ఆయన మున్సిపాలిటీ పాలకవర్గం మరియు మున్సిపల్ కమిషనర్ ఎల్.మల్లేశం తో కలిసి శనివారం నాడు 10 అంశాలతో కూడుకున్న "మన ప్రాంతం- మన బాధ్యత" అనే బ్రోచర్లను మున్సిపాలిటీ కార్యాలయం నందు విడుదల చేశారు..ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్.కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ...మన ఇంటి నుండి ప్రారంభమైన చిన్నచిన్న అడుగులు..చండూరు మున్సిపాలిటీకి పెద్ద మార్పు అవుతుందని అన్నారు..ప్రజలందరూ బాధ్యతతో మెలగాలని, చండూరు పరిశుభ్రత మరియు అభివృద్ధికై 10 అంశాలను ఈ బ్రోచర్లో వివరించామని, ఇందులో చెప్పిన విధంగా చండూరు అభివృద్ధికై మున్సిపాలిటీలోని ప్రజలందరూ సహకరించాలని కోరారు..మెయిన్ రోడ్డు మీద ఫ్లెక్సీలు ఉండకూడదని, రోడ్డుకిరువైపులా డ్రైనేజీకి బయటి భాగాల్లోనే ఫ్లెక్సీలుపెట్టాలని తెలిపారు..మెయిన్ రోడ్లపై చెత్తను పోయరాదని, చెత్తబుట్టలను వాడి మున్సిపాలిటీ చెత్తను సేకరించే వాహనాలు వచ్చినప్పుడు వేయాలని కోరారు..మున్సిపాలిటీ పరిధిలో పందులు ఉండకుండా చర్యలు ప్రారంభమయ్యాయని, పెంపకం దారులకు పలుమార్లు నోటీసులు ఇచ్చామని తెలిపారు..మెయిన్ రోడ్లపై వ్యాపారం నిర్వహించే తోపుడు బండ్లు డ్రైనేజీ బయట భాగంలో పెట్టుకోవాలని తెలిపారు..నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, వృధాగా ఎక్కడైనా నీరు పోతే మున్సిపాలిటీకి తెలియపరచాలని తెలిపారు..ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు పెరగకుండా ప్లాట్ల యజమానులు చూసుకోవాలన్నారు..ప్లాస్టిక్ ను వాడకుండా కాగితము మరియు బట్ట సంచులను వాడాలని తెలిపారు..కొత్తగా నిర్మిస్తున్న గృహములకు అనుమతిని తీసుకోవాలని, ఇంటి పన్ను చెల్లించాలని, దుకాణం దారులు ట్రేడ్ లైసెన్సులు తీసుకోవాలన్నారు..ప్రజలను చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలన్నారు..వీటితోపాటు ప్రజలు సెల్ ఫోన్ లు మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, టూ వీలర్ నడిపేటప్పుడు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని, డ్రగ్స్ ఎవరైనా వాడుతున్నారని తెలిసే తెలిస్తే పోలీసులకు తెలపాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని పైన తెలుపబడిన అన్ని అంశాలతో ఉన్న బ్రోచర్లను విడుదల చేసి ప్రజలను చైతన్యపరుస్తున్నామని తెలిపారు..వీటన్నింటిని చండూరు మున్సిపాలిటీ పాలకవర్గం విజయవంతం చేయుటకు కంకణ బద్దులై ఉన్నారని తెలిపారు..ఇప్పటికే పరిశుభ్రతలో భాగంగా చండూరులోని అన్ని డ్రైనేజీల్లో ప్రతినెలా బ్లీచింగ్ చల్లిస్తున్నామని, వాటర్ ట్యాంకులను శుభ్రం చేయిస్తున్నామని, ప్రతిరోజు రోడ్లను శుభ్రం చేయిస్తున్నామని, మున్సిపాలిటీలోని అన్ని కాలనీలలో మంచినీటిని అందిస్తున్నామని, త్వరలోనే సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని, మున్సిపాలిటీని అభివృద్ధిలో పయనింపజేస్తూ, ప్రజల మనలను పొందుతున్నామని అన్నారు..ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, మున్సిపల్ కమిషనర్ ఎల్.మల్లేశం, 1వ వార్డు కౌన్సిలర్ తేలుకుంట్ల రాజకుమారి-చంద్రశేఖర్, 2వ వార్డు కౌన్సిలర్ ఋషిపాక వాసు, 3వ వార్డు కౌన్సిలర్ సామ సుజాత-యాదవ రెడ్డి, 4వ వార్డు కౌన్సిలర్ జెల్ల ధనమ్మ శ్రీనివాసులు, 5వ వార్డు కౌన్సిలర్ కొన్ రెడ్డి మధు, 7వ వార్డు కౌన్సిలర్ కోడి సుష్మ-వెంకన్న, 9వ వార్డు కౌన్సిలర్ కలిమికొండ పారిజాత-జనార్ధన్, 10వ వార్డు కౌన్సిలర్ కటకం రమేష్, కో-ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ-మారయ్య, కో-ఆప్షన్ సభ్యులు ఖలీల్, కో-ఆప్షన్ సభ్యులు మొగుదాల సత్తమ్మ-వెంకన్న, కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ సలీమా-షరీఫ్, సాయిరాం, అరవింద్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు...










# ప్రాణాపాయ స్థితి నుండి కాపాడిన శాంతిరామ్ హాస్పిటల్ వైద్యులు



**నంద్యాల జిల్లా బ్యూరో ఇంచార్జి మధు నంద్యాల మే 16( అఖండ భూమి న్యూస్):** ఐ వి సి ఫిల్టర్ ప్రక్రియ విజయవంతం

శాంతిరాం హాస్పిటల్ వైద్యులు అద్భుత విజయం

నంద్యాలలోని ప్రముఖ శాంతిరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో వైద్యులు మరో అరుదైన ఘనత సాధించారు.




40 సం" పి. నరసింహులు అనే వ్యక్తిని అత్యంత క్లిష్టమైన ప్రాణాపాయ స్థితి నుండి వైద్యులు రక్షించారు.

**కేసు వివరాలు:**

పి. నరసింహులు తీవ్రమైన శ్వాసకోశ ఇబ్బంది, కాళ్ళ వాపుతో హాస్పిటల్ లో చేరారు. వైద్యులు పరీక్షించగా, ఆయన కాళ్ళలోని లోతైన సిరల్లో రక్తం గడ్డకట్టినట్లు గుర్తించారు. ఈ రక్తపు గడ్డలు ఊపిరితిత్తులకు సరఫరా అయ్యే రక్త నాళాల్లో అడ్డుపడటం వల్ల

ఆయన పరిస్థితి విషమించడంతో

**అత్యంత క్లిష్టమైన చికిత్స**

కార్డియాలజీ నిపుణులు డాక్టర్ ఇ. నిఖిల్ ప్రవీణ్ డాక్టర్ టి. నిషిత రెడ్డి వారి బృందం తక్షణమే ఈ క్రింది చికిత్సలు అందించారు:

థ్రోంబోలిసిస్ రక్తనాళాల్లో గడ్డకట్టిన రక్తాన్ని కరిగించడానికి అత్యాధునిక ' (ఎస్ టి కె )' ఇంజెక్షన్ ద్వారా 48 గంటలలో తక్షణ చికిత్స అందించారు.

కాళ్లలో గడ్డకట్టిన రక్తం గుండెకు లేదా ఊపిరితిత్తులకు చేరకుండా ఉండటానికి శరీరంలోని ప్రధాన సిరలో అత్యంత ఖచ్చితత్వంతో ' ఐ వి సి ఫిల్టర్'ను విజయవంతంగా అమర్చారు.

ఊపిరితిత్తులు, కాళ్ళ రక్తనాళాల్లో ఉన్న రక్తం గడ్డలు కరిగిపోయాయి. చికిత్స విజయవంతం కావడంతో పాటు, రోగి ఆరోగ్యం పూర్తిగా మెరుగుపడటంతో, సరిగ్గా ఒక నెల తర్వాత అమర్చిన ఆ ఫిల్టర్ ను కూడా వైద్యులు సురక్షితంగా తొలగించారు.

**వైద్యుల సందేశం:**

**ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ:**

నరసింహులు విషయంలో థ్రోంబోలిసిస్ (ఐ వి సి) ఫిల్టర్ ప్రక్రియ ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు ఆయన గుండె పనితీరు ( ఈఎఫ్ 55-60%) సాధారణ స్థితికి చేరుకుంది," అని తెలిపారు. అత్యాధునిక క్యాథ్ ల్యాబ్ నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉండటం వల్లే ఇలాంటి క్లిష్టమైన కేసులు సాధ్యమవుతున్నాయని శాంతిరామ్ హాస్పిటల్ మేనేజ్మెంట్ పేర్కొంది. ప్రాణాపాయం నుండి బయటపడినందుకు నరసింహులు ఆయన కుటుంబ సభ్యులు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

# యువతి అదృశ్యం కేసు నమోదు

### ఆసుపత్రికి వెళ్తానని వెళ్లి తిరిగి రాని మహిళ.



**జొన్నగిరి పోలీసుల దర్యాప్తు ప్రారంభం. తుగ్గలి మే 16 (అఖండ భూమి న్యూస్):** తుగ్గలి మండలంలోని గుత్తి ఎర్రగుడి గ్రామానికి చెందిన ఓ మహిళ అదృశ్యమైన ఘటన స్థానికంగా ఆందోళన కలిగిస్తోంది. గ్రామానికి చెందిన బోయ చెరువు ప్రమీల (20) గత పది రోజుల క్రితం చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వెళ్లి వస్తానని కుటుంబ సభ్యులకు చెప్పి ఇంటి నుండి బయలుదేరి వెళ్లినట్లు సమాచారం. అయితే ఆమె తిరిగి ఇంటికి చేరుకోకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఈ మేరకు ప్రమీల తల్లి సన్నగండ్ల లక్ష్మీదేవి జొన్నగిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తన కుమార్తె కనిపించడం లేదని, బంధువులు మరియు తెలిసిన ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు మహిళ అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు జొన్నగిరి ఎస్సై మల్లికార్జున తెలిపారు. యువతి ఆచూకీ కోసం వివిధ కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నామని, ఎవరైనా ప్రమీల గురించి సమాచారం తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని పోలీసులు కోరారు.

# జొన్నగిరి పోలీస్ స్టేషన్ లో "స్వచ్ఛ ఆంధ్ర" - "స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమం



**తుగ్గలి, మే 16 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా శనివారం జొన్నగిరి పోలీస్ స్టేషన్ ఆవరణంలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై మల్లికార్జున నాయకత్వంలో పోలీస్ సిబ్బంది స్టేషన్ పరిసరాలను శుభ్రపరిచి పిచ్చి మొక్కలు, చెత్తా చెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా ఎస్సై మల్లికార్జున మాట్లాడుతూ పరిశుభ్రత ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి అవసరమని తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 22న మండల సర్వసభ్య సమావేశం

## ఎంపీడీవో విష్ణు చిరంజీవి



**మాచవరం మే 16.** మాచవరం మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 22వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విష్ణు చిరంజీవి శనివారం తెలిపారు. 22వ తేదీ ఉదయం 11 గంటలకు ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో ఎంపీపీ కొక్కెర అంజమ్మ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ముఖ్యంగా 2026 వ సంవత్సరంలో చేపట్టవలసిన అభివృద్ధి పనుల పై రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించేందుకు ఈ సమావేశంలో చర్చిస్తామన్నారు జడ్పీటిసి మరియు ఆయా గ్రామాల ఎంపీటీసీలు పంచాయతీ ప్రత్యేక అధికారులు మండల స్థాయి అధికారులు ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీవో విష్ణు చిరంజీవి కోరారు

# కొత్త ఎల్లవరం, రాజుపేటల్లో ఘనంగా 'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర'

### -పారిశుధ్య మెరుగుదలకు ప్రజల భాగస్వామ్యం అవసరం-ఎంపీడీఓ శ్రీనివాసరావు





**గొలుగొండ మే 16 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలంలోని కొత్త ఎల్లవరం గ్రామపంచాయతీ పరిధిలోని రాజుపేట గ్రామంలో 'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో పారిశుధ్య పరిస్థితులను మెరుగుపరుచుకోవడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కేవలం అధికారుల వల్లే కాకుండా, ప్రజలు కూడా మమేకమై తమ గ్రామాల శుభ్రత కోసం నిరంతరం సహకరించినప్పుడే స్వచ్ఛ గ్రామాల నిర్మాణం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి బాలసూర్యం, మాజీ సర్పంచ్ కొల్లి రాంబాబు, వెలుగు ఏపీఎం కరుణానిధి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వీరితో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. గ్రామంలోని వీధులను శుభ్రం చేస్తూ, చెత్తాచెదారం లేకుండా ఉంచేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించారు.

# విద్యార్థుల చేరికకై ఇంటింటికి విద్యాశాకాధికారి





**యర్రగొండపాలెం,) మే 16 (అఖండ భూమి న్యూస్):** ప్రత్యేక అవసరాల విద్యార్థులు పాఠశాలలో చేరికకై మండల విద్యాశాఖాధికారి పి ఆంజనేయులు ప్రత్యేక దృష్టి సారించి ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఆంజనేయులు వైపాలెం మండలంలో ప్రత్యేక అవసరాల విద్యార్థుల (జఔాచీ)ఎన్రోల్మెంట్ డ్రైవ్‌ను వేగవంతం చేయాలని మండల విద్యాశాఖాధికారి ఆంజనేయులు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ఈ సందర్భంగా శనివారం నాడు ఎంఈఓ ఆంజనేయులు ఐఈ టీచర్ చెన్నకేశవులతో కలిసి ప్రత్యేక అవసరాల విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడి అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక అవసరాల విద్యార్థులకు అందించే సౌకర్యాలు, ప్రభుత్వ పథకాలపై వారికి వివరిస్తూ 'తల్లికి వందనం', రవాణా భత్యం,ఎస్కార్ట్ భత్యం,యూనిఫాం,టెక్స్ట్ బుక్స్ తదితర అన్ని రకాల ప్రభుత్వ ప్రయోజనాలు ఈ విద్యార్థులకు కూడా అందుతాయని తెలిపారు. పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఇప్పటికే పాఠశాలలో చేరిన ప్రత్యేక అవసరాల విద్యార్థులు రెగ్యులర్‌గా హాజరు అయ్యేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. దివ్యాంగ విద్యార్థులను ప్రేమతో, ఆదరణతో వ్యవహరిస్తూ వారికి అనుకూల వాతావరణం కల్పించాలని ఎంఈఓ ఆంజనేయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఈ టీచర్ చెన్నకేశవులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గొలుగొండలో జాతీయ డెంగ్యూ దినోత్సవం

-డెంగ్యూ నివారణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి

-వైద్యాధికారి డా.శ్యామ్




**గొలుగొండ మే 16 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన గొలుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ శ్యామ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రుతుపవనాల రాకతో పాటు వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల డెంగ్యూ వంటి ప్రాణాంతక జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లతో పాటు చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ముఖ్యంగా ఖాళీ కుండీలు, టైర్లు, పాత ప్లాస్టిక్ సామాగ్రిలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఎడిస్ దోమలు మంచి నీటిలోనే పెరుగుతాయని, అందువల్ల నీటి నిల్వలపై మూతలు ఉంచడం లేదా వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఎవరికైనా జ్వరం, ఒంటినొప్పులు, కళ్ల వెనుక నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు. అలాగే డాక్టర్ల సలహా మరియు ప్రిస్క్రిప్షన్ లేకుండా మెడికల్ షాపుల నుంచి సొంతంగా మందులు (సెల్ఫ్ మెడికేషన్) వాడటం అత్యంత ప్రమాదకరమని స్పష్టం చేశారు. ప్రభుత్వ వైద్యశాలల్లో అన్ని రకాల జ్వరాలకు ఉచితంగా పరీక్షలు, నాణ్యమైన మందులు అందుబాటులో ఉన్నాయని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం, డెంగ్యూ వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు, దోమల ఉత్పత్తి స్థలాలను నిర్మూలించేందుకు అందరూ కట్టుబడి ఉండాలంటూ అక్కడికి విచ్చేసిన వారితో వైద్యాధికారి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని, డెంగ్యూ నివారణ నినాదాలు చేస్తూ గ్రామంలో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి




**దేవనకొండ, మే 16 (అఖండ భూమి న్యూస్):** దేవనకొండ మేజర్ గ్రామపంచాయతీ లో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్ డిమాండ్ చేశారు. శనివారం నాడు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులకు కనీస వేతనాల కొరకు స్థానిక అయ్యప్ప స్వామి గుడి ఆవరణ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు సిఐటియు మండల కార్యదర్శి అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వీరశేఖర్ మాట్లాడుతూ తమ జీవితాన్ని ఆరోగ్యాన్ని పణంగా పెట్టి ప్రజలకు సేవలందిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల పట్ల అధికారుల వివక్ష తగదని గ్రామపంచాయతీలో పనిచేసే ప్రతి కార్మికుడికి కనీస వేతనాలు 21 వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం వివిధ ప్రభుత్వ సంస్థల్లో ఏజెన్సీల ద్వారా, థర్డ్ పార్టీ ద్వారా, కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ ద్వారా పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి ప్రతి ఉద్యోగికి కనీస వేతనాలు తప్పకుండా అమలు చేయాలని సుప్రీంకోర్టు నిర్దేశించిన స్థానిక అధికారులు కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని, వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కార్మికులకు శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వాలని కనీస వేతనం 21వేలు అదేవిధంగా పిఎఫ్ సౌకర్యము, గ్రూప్ ఇన్సూరెన్స్ యూనిఫామ్ సభ్యులు బట్టలు చెప్పులు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ప్రభుత్వం గ్రామపంచాయతీ వర్కర్స్ ఇస్తామన్న హామీలు కూడా అధికారులు నెరవేర్చడం లేదని విమర్శించారు ప్రభుత్వం మరియు అధికారుల చిన్నచూపుకు, నిరంకుశ వైఖరికి నిరసనగా ఆందోళన నిర్వహిస్తున్నామని వారు తెలిపారు భవిష్యత్తులో మా ఆందోళన తీవ్రతమవుతుందని పేర్కొన్నారు అధికారులు వెంటనే జోక్యం చేసుకొని అందరికీ కనీస వేతనాలు ఇతర సదుపాయాలు వచ్చేటట్లు కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు , అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో గారికి, డిప్యూటీ ఎంపీడీవో గారికి, దేవనకొండ పంచాయతీ కార్యదర్శి గారికి అందజేశారు ఈ కార్యక్రమంలో ఇనాయతుల్లా, రామాంజనేయులు, దేవా, రంగస్వామి, నరేష్, షఫీ, ప్రశాంత్ రాముడు బద్రి రాముడు ,రంగస్వామి మూకీ, అరవిందు ,రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు

# ఎస్టీ విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో చదువు ఆపొద్దు.. విజ్ఞాన్ వర్సిటీలో ఉచితంగా చదివిస్తాం: ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు హామీ

ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన ఎస్టీ విద్యార్థులకు ఘనంగా అభినందన సభ.

600 పైబడి మార్కులు సాధించిన 287 మంది విద్యార్థులకు విజ్ఞాన్ యూనివర్సిటీలో ఉచిత విద్యావకాశం.







**చిలకలూరిపేట మే 16 (అఖండ భూమి న్యూస్):** ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్క ఎస్టీ విద్యార్థి కూడా ఉన్నత చదువులకు దూరం కాకూడదన్నదే తమ సంకల్పమని నరసరావుపేట పార్లమెంటు సభ్యులు శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయలు స్పష్టం చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన పల్నాడు జిల్లా ఎస్టీ విద్యార్థులకు నరసరావుపేటలోని ఎస్.ఎస్.ఎన్ కళాశాలలో ఘనంగా అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీ.. జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రూపుల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన ఎస్టీ ప్రతిభావంతులను ప్రత్యేకంగా అభినందించి, సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ.. పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఇంటర్‌లో 600 పైబడి మార్కులు సాధించిన 287 మంది షెడ్యూల్డ్ తెగలకు (ఎస్టీ) చెందిన విద్యార్థులకు విజ్ఞాన్ యూనివర్సిటీలో ఉచితంగా సీటు కల్పించి, ఉచిత విద్యనందిస్తామని హామీ ఇచ్చారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని తల్లిదండ్రులు పిల్లల చదువులను మధ్యలోనే ఆపేసే పరిస్థితి రాకూడదని, ధైర్యంగా పైచదువులకు పంపాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా 346 మంది ఎస్టీ విద్యార్థులు ఉత్తీర్ణులు అవ్వగా.. అందులో ఏకంగా 287 మంది (83% పైగా) ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణత సాధించడం జిల్లాకే గర్వకారణమని ఎంపీ కొనియాడారు. ఇంతటి ఘన విజయానికి కారకులైన విద్యార్థులకు, రాత్రింబవళ్లు కష్టపడి వారికి మార్గదర్శకత్వం వహించిన ఉపాధ్యాయులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**కనీసం డిగ్రీ వరకు చదివించాలి..**

ఎస్టీ కుటుంబాల నుంచి ఒక్కో గ్రామానికి కనీసం నలుగురు చొప్పున చదువుకొని ఉన్నత స్థాయిల్లో స్థిరపడాలన్నదే తమ కోరికని ఎంపీ ఆకాంక్షించారు. వారిని చూసి గ్రామంలోని మరో పది మంది స్ఫూర్తి పొంది చదువుకుంటారని చెప్పారు. ఎస్టీ విద్యార్థులు కనీసం డిగ్రీ వరకైనా పూర్తి చేస్తే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం చాలా సులువవుతుందని, కాబట్టి తల్లిదండ్రులు పిల్లలను డిగ్రీ పూర్తయ్యే వరకు ఖచ్చితంగా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఇదే వేదికపై నరసరావుపేట పరిసర ప్రాంతాల విద్యార్థుల సౌకర్యార్థం ఒక కొత్త ప్రభుత్వ జూనియర్ కాలేజీని ఏర్పాటు చేయాలని స్థానిక ఉపాధ్యాయులు.. ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎంపీ నరసరావుపేటలో జూనియర్ కాలేజీ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని మాటిచ్చారు.

# ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..కమిషనర్ కే.శివరాం ప్రసాద్







**చిలకలూరిపేట మే 16 (అఖండ భూమి న్యూస్):** వినుకొండ శాసన సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, జీవి ఆంజనేయులు మరియు పల్నాడు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ కృతిక శుక్లా ఆదేశాల మేరకు పురపాలక సంఘం స్పెషల్ ఆఫీసర్ మరియు డ్వామా పీడీ సిద్ధ లింగమూర్తి సూచనలతో మున్సిపల్ కమిషనర్ కోదూరు శివరాం ప్రసాద్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం.ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారాన్ని ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మే నెల మూడవ శనివారం ' "ప్లాస్టిక్ రహిత.ఆంధ్రప్రదేశ్" థీమ్ ను స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ప్లాస్టిక్ నిర్మూలన అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శివరాం ప్రసాద్ మాట్లాడుతూ.. పురపాలక సంఘ పరిధిలో ఉన్న హోల్సేల్, రిటైల్ వర్తక వాణిజ్య వ్యాపారస్తులకు మరియు తోపుడుబండ్ల వారికి, హోటల్ నిర్వాహకులకు ఇప్పటికే ప్లాస్టిక్ నిర్మూలనపై పూర్తి అవగాహన కల్పించామని, నిరంతరం ప్లాస్టిక్ రైడ్స్ కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో ఈ తనిఖీలను మరింత ముమ్మరం చేసి వినుకొండను ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ప్లాస్టిక్ మన పర్యావరణానికి, మానవ ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పుగా పరిణమించిందని, భూమిలో వందల సంవత్సరాల పాటు కరుగకుండా ఉండిపోయే ప్లాస్టిక్ వల్ల భూగర్భ జలాలు కలుషితమవడమే కాకుండా మురుగునీటి వ్యవస్థ పూర్తిగా దెబ్బతింటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వ్యాపారస్తులు, ప్రజలు బాధ్యతగా సహకరించి సింగిల్ యూజ్ (ఏకకాల) ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా అరికట్టాలని, దానికి ప్రత్యామ్నాయంగా సురక్షితమైన క్లాత్ బ్యాగులు, జనపనార సంచులు మరియు పర్యావరణహిత బయో-డిగ్రేడబుల్ ప్లాస్టిక్స్ మాత్రమే వాడాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో ప్లాస్టిక్ రహిత నియమాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని, ఎక్కడైనా నిషిద్ధ ప్లాస్టిక్ విక్రయించినా లేదా వాడినా భారీ జరిమానాలు విధిస్తామని ఆయన హెచ్చరించారు. భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనకు భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ పి.వి. సురేష్, యం. నరసింహారావు, పువ్వాడ కృష్ణ, టౌన్ ప్రెసిడెంట్ రోశయ్య , పఠ్ళమీసాల దాసయ్య, సౌదాగర్ జానీ , మున్సిపల్ ఏఈ ఆదినారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇస్మాయిల్, మున్సిపల్ ఆర్ ఓ కోటేశ్వరరావు, మేనేజర్ వెంకటేశ్వరావ్, ఆర్ ఐ మణికంఠ, మున్సిపల్ ఇండోర్, ఔట్‌డోర్ మరియు సచివాలయ సిబ్బంది, సానిటరీ మేస్త్రీలు,మెప్మా సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు ,తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణతో అర్హులైన ఓటర్లు

సర్వే చేయవలసిందిగా బిఎల్ఓ లకు సూచన ఇచ్చిన షబానా





**ఆత్మకూర్ శ్రీశైలం మే 16 (అఖండ భూమి న్యూస్):** ఆత్మకూరు భారతదేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియలో చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్లు సవరణ కార్యక్రమం వల్ల నకిలీ ఓటర్లను గుర్తించి అర్హులైన ఓటర్ జాబితా తయారు చేయవచ్చునని భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా బిఎల్వోలు మోమిన్ షబానా ఇంటి వద్దకు చేరుకుని ఆమె వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా మోమిన్ షబాన బిఎల్ఓలకు పలు సూచనలు, సలహాలు అందజేసి సమగ్రమైన ఓటర్ జాబితాను తయారు చేయవలసిందిగా ఆదేశించారు. ఈ సందర్భంగా మోమిన్ షబానా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిర్వహించిన ఎస్ఐఆర్ ఓటరు సవరణలో భారతదేశంలో అక్రమంగా తల దాచుకుంటున్న దేశద్రోహులు, విదేశీయులను గుర్తించి దేశ బహిష్కరణ చేశారన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమం పట్ల ప్రతిపక్షాలు తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను సర్వేకు సహకరించకుండా చేస్తున్నాయన్నారు. ఎస్ ఐ ఆర్ సవరణ వల్ల ఓటర్ జాబితాలోని చనిపోయిన ఓటర్లు, డూప్లికేట్ ఓటర్లు, డబుల్ ఓట్లు, తప్పులు సరిదిద్దడం, కొత్త ఓటర్లను జాబితాలో చేర్పించడం జరుగుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ పోలింగ్ బూత్, వార్డు, గ్రామ స్థాయిలోకి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎస్ఐఆర్ పట్ల ప్రజలను తప్పుడు త్రోవ పట్టించేలా రెచ్చగొట్టిన, సమాచారం ఇవ్వవద్దని సూచించిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్ఐఆర్ సర్వే కోసం రూపొందించిన ఓటర్ జాబితాలోని ప్రతి ఓటరు తన వివరాలను బిఎల్ఓలకు అందజేయాలని షబానా సూచించారు.

# గొలుగొండ తహసీల్దార్ కార్యాలయంలో భూ వివాదాల పరిష్కారానికి ప్రత్యేక కార్యక్రమం

-పోలీసు--రెవెన్యూ శాఖల సమన్వయంతో ప్రతి శనివారం వినతుల స్వీకరణ



**గొలుగొండ మే 16 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండల తహసీల్దార్ కార్యాలయంలో శనివారం భూ సమస్యల పరిష్కారానికి పోలీసు--రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ నూకరాజు అధ్యక్షత వహించారు. గ్రామాల్లో నెలకొంటున్న భూ వివాదాలను న్యాయస్థానాల వరకు వెళ్లకుండా స్థానికంగానే పరిష్కరించే లక్ష్యంతో గొలుగొండ పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు కలిసి ప్రతి శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. నాగన్నదొరపాలెం రెవెన్యూ పరిధిలో పుట్టుకూరు చినబాబుకు చెందిన 22 సెంట్ల భూమి రీ సర్వే అనంతరం జానకిరాంపురం గ్రామానికి చెందిన కొరుప్రోలు వెంకటరమణ, గోవిందు సాంబమూర్తి పేరుపై నమోదైనట్లు కుటుంబ సభ్యులు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే మూడు వాయిదాలు ఇచ్చినప్పటికీ సంబంధిత వ్యక్తులు భూ రికార్డులు సమర్పించలేదని, ఇకపై పత్రాలు అందించకపోతే అసలు భూ యజమానికి భూమి అప్పగించే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ నూకరాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో శ్రీనివాసరావు, గొలుగొండ ఎస్సై పి.రామారావు, పలువురు రైతులు పాల్గొన్నారు.


# పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్లాస్టిక్ నిషేధించాలి. పిడిఓ వెంకటేశ్వర్లు




**మాచవరం మే 16 (అఖండ భూమి న్యూస్):** పర్యావరణాన్ని పరిక్షించేందుకు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ను నిషేధించాలని మాచవరం పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు అన్నారు. ప్రతి నెల మూడవ శనివారం మాచవరంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం పై ర్యాలీ నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా పిడిఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మీ నివాసాల్లో ఉన్న పాత ప్లాస్టిక్ సామాన్లను ప్రతిరోజు మీ వద్దకు వచ్చే మా పారిశుద్ధ్య కార్మికులకు అందజేయాలన్నారు ప్లాస్టిక్ వస్తువులను బహిరంగ ప్రదేశాల్లో వేయడం వల్ల పర్యావరణానికి కాలుష్యానికి ఎంతో ఇబ్బంది కలుగుతుందన్నారు అలాగే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఆయన సందర్భంగా సూచించారు ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ పోతు గుంట లక్ష్మయ్య ఆయా గ్రామాల ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు సచివాలయం మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# బొత్సను మర్యాదపూర్వకంగా కలిసిన మురళీ కృష్ణంరాజు

మురళీ రాజు సేవా కార్యక్రమాలను అభినందించిన బొత్స




**ప్రత్తిపాడు, మే 16 (అఖండ భూమి న్యూస్):** విశాఖపట్నంలో శుక్రవారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్,శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణను నరసాపురం పార్లమెంటు పరిశీలకులు,ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిణామాలు,పార్టీ బలోపేతం,ప్రత్తిపాడు నియోజకవర్గ పరిస్థితులు,ప్రజా సమస్యలు తదితర అంశాలపై వారు చర్చించినట్లు సమాచారం.వైఎస్సార్‌సీపీని మరింత బలోపేతం చేయాలని బొత్స..ముదునూరికి సూచించారు.అలాగే ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలను కొనసాగించాలని ఈ సందర్భంగా మురళీ కృష్ణంరాజును బొత్స అభినందించారు.

# టీజీ వెంకటేష్ జన్మదిన వేడుకలు

ఘనంగా శాలువాతో సత్కరించి పూలమాలలు వేసిన

తుగ్గలి నాగేంద్ర దంపతులు



**తుగ్గలిమే 16 (అఖండ భూమి న్యూస్):** ప్రముఖ రాజకీయ నాయకుడు మాజీ మంత్రి టీజీ వెంకటేష్ జన్మదిన వేడుకలు కర్నూల్ నందు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా నాయకులు, అభిమానులు కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మరియు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర దంపతులు టీజీ వెంకటేష్ గారిని మర్యాదపూర్వకంగా కలసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# మాల మహానాడులో మహిళలకు కీలక పదవులు మహిళల అరాచకాలపై పోరాటానికి డా. మంచా నాగ మల్లేశ్వరి పిలుపు



**బేస్తవారిపేట ) ఉమ్మడి ప్రకాశం జిల్లా స్టాఫ్ మే 16 (అఖండ భూమి న్యూస్):** మాల మహానాడు జి. చెన్నయ్య వర్గం ఆధ్వర్యంలో, మాల మహానాడు జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ మంచా నాగ మల్లేశ్వరి సమక్షంలో మార్కాపురం జిల్లా బేస్తవారిపేట మండలంలో పలు పదవుల నియామక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో బేస్తవారిపేట టౌన్ అధ్యక్షురాలిగా సత్తెనపల్లి స్వప్న, వైస్ ప్రెసిడెంట్‌గా దార్ల జ్యోతి, సెక్రటరీగా కల్వకురి సావిత్రి పదవులను స్వీకరించారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో మాల మహానాడు ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు మంచా. సాయి, గిద్దలూరు నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షులు దార్ల సూరిబాబు కడప జిల్లా అధ్యక్షుడు జేష్టాది. భాస్కర్, కడప జిల్లా ఉపాధ్యక్షుడు అహరోను తదితర నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాల మహానాడు జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ మంచా. నాగ మల్లేశ్వరి, మాట్లాడుతూ సమాజంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, వేధింపులు, అరాచకాలపై మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి పోరాడాలని పిలుపునిచ్చారు. మహిళలు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవడం, ఐక్యతతో సమస్యలను ఎదుర్కోవడం, తమ హక్కుల కోసం నిరంతరం కృషి చేయడం అవసరమని సూచించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన మహిళా నాయకులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

# శ్రీశైలం దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు





**శ్రీశైలం మే 16 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా జావని వనిత మరియు వారి బృందం, సికిందరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమములో గణపతి కౌత్వం,శివాష్టకం, భో...శంభో, జతిస్వరం, లింగాష్టకం, శంభో..శివశంభో, నమశ్శివాయతే తదితర గీతాలకు పల్లవి, ఎస్ పూజ, వైష్ణవి తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

# నెయ్యితో ఇలా ఫేస్ ప్యాక్ ట్రై చేయండి బంగారు వర్ణంలో మెరిసిపోవడం పక్కా



ఆహారంలో నూనె కంటే నెయ్యి ఎల్లప్పుడూ మంచిదని పోషకాహార నిపుణులు చెబుతుంటారు. ఎందుకంటే ఆయుర్వేదంలో కూడా నెయ్యి మంచి ఆరోగ్యకరమైన పదార్థం పిలుస్తారు. నెయ్యి తీసుకోవడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. నెయ్యితో ఆరోగ్యం మాత్రమే కాదు, ఆరోగ్యకరమైన, ప్రకాశించే, మచ్చలేని చర్మాన్ని అందించడంలో కూడా సహాయపడుతుంది. నెయ్యిలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు అలాగే విటమిన్లు %ూ, ఐ, జు, ఖ ఉంటాయి. నెయ్యిని ఆహారంలో భాగంగా మాత్రమే కాకుండా.. చర్మానికి అప్లై చేయటం వల్ల కూడా మీరు ఊహించని లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం... ఇంట్లో ఉండే సాధారణ పదార్థలను నెయ్యితో కలిపి ఫేస్ ప్యాక్‌గా ఉపయోగించుకోవచ్చు. దీనిలో శనగపిండి, నెయ్యి ఫేస్ ప్యాక్ మీ చర్మాన్ని మృదువుగా, తాజాగా మార్చేస్తుంది. రెండు చెంచాల శనగపిండిని రెండు చెంచాల నెయ్యితో కలిపి పేస్ట్ తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని మీ ముఖంపై అప్లై చేసి దాదాపు 30 నిమిషాలు అలాగే ఉంచండి. దీని తరువాత చేతులతో స్మూత్‌గా మసాజ్ చేసుకోవాలి. అరగంట ఆరిన తరువాత ముఖాన్ని శుభ్రమైన నీటితో కడగాలి. క్రమంగా మీ ముఖంలో యవ్వనపు కాంతి పెరుగుతుంది. ఇంట్లో ఉండే సాధారణ పదార్థలను నెయ్యితో కలిపి ఫేస్ ప్యాక్‌గా ఉపయోగించుకోవచ్చు. దీనిలో శనగపిండి, నెయ్యి ఫేస్ ప్యాక్ మీ చర్మాన్ని మృదువుగా, తాజాగా మార్చేస్తుంది. రెండు చెంచాల శనగపిండిని రెండు చెంచాల నెయ్యితో కలిపి పేస్ట్ తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని మీ ముఖంపై అప్లై చేసి దాదాపు 30 నిమిషాలు అలాగే ఉంచండి. దీని తరువాత చేతులతో స్మూత్‌గా మసాజ్ చేసుకోవాలి. అరగంట ఆరిన తరువాత ముఖాన్ని శుభ్రమైన నీటితో కడగాలి. క్రమంగా మీ ముఖంలో యవ్వనపు కాంతి పెరుగుతుంది.

1 / 5

నెయ్యి ఉపయోగించి ఫేస్ ప్యాక్ తయారు చేయడం చాలా సులభం. దీనికి మన ఇంట్లో ఉండే పదార్థాలు చాలు. దీనికోసం ఒక గిన్నెలో 2 చెంచాల నెయ్యి, అర చెంచా తేనె కలుపుకోవాలి. ఈ పేస్ట్‌లో చిటికెడు పసుపు కలిపి, ముఖానికి అప్లై చేయండి. ఓ అరగంట బాగా ఆరనివ్వాలి ఆ తర్వాత ఫేస్ వాష్ చేయండి. నెయ్యి ఉపయోగించి ఫేస్ ప్యాక్ తయారు చేయడం చాలా సులభం. దీనికి మన ఇంట్లో ఉండే పదార్థాలు చాలు. దీనికోసం ఒక గిన్నెలో 2 చెంచాల నెయ్యి, అర చెంచా తేనె కలుపుకోవాలి. ఈ పేస్ట్‌లో చిటికెడు పసుపు కలిపి, ముఖానికి అప్లై చేయండి. ఓ అరగంట బాగా ఆరనివ్వాలి ఆ తర్వాత ఫేస్ వాష్ చేయండి.

2 / 5

మెరిసే, మచ్చలేని చర్మాన్ని పొందడానికి మీరు మీ ముఖానికి పాలతో నెయ్యిని కలిపి అప్లై చేసుకోవచ్చు. దీని కోసం అర టీస్పూన్ నెయ్యి, కొద్దిగా పచ్చి పాలు, 2 టీస్పూన్ల శనగపిండి కలిపి మందపాటి పేస్ట్‌ను తయారు చేసుకోవాలి. మీ ముఖం, మెడకు పూర్తిగా అప్లై చేసుకోవాలి. 15 నిమిషాలు అలాగే ఉంచండి. అది ఆరిన తర్వాత మసాజ్ చేసి చల్లటి నీటితో మీ ముఖాన్ని కడగాలి. మీ ముఖంలోని మచ్చలను తొలగించడానికి, ఈ ప్యాక్‌ను వారానికి 1-2 సార్లు అప్లై చేయండి. మెరిసే, మచ్చలేని చర్మాన్ని పొందడానికి మీరు మీ ముఖానికి పాలతో నెయ్యిని కలిపి అప్లై చేసుకోవచ్చు. దీని కోసం అర టీస్పూన్ నెయ్యి, కొద్దిగా పచ్చి పాలు, 2 టీస్పూన్ల శనగపిండి కలిపి మందపాటి పేస్ట్‌ను తయారు చేసుకోవాలి. మీ ముఖం, మెడకు పూర్తిగా అప్లై చేసుకోవాలి. 15 నిమిషాలు అలాగే ఉంచండి. అది ఆరిన తర్వాత మసాజ్ చేసి చల్లటి నీటితో మీ ముఖాన్ని కడగాలి. మీ ముఖంలోని మచ్చలను తొలగించడానికి, ఈ ప్యాక్‌ను వారానికి 1-2 సార్లు అప్లై చేయండి.

3 / 5

ముఖంలో ట్యాన్ పూర్తిగా తొలగించి మెరిసే చర్మాన్ని పొందడానికి, నెయ్యి, పసుపు కలిపి ఫేస్ ప్యాక్ తయారు చేసుకోవచ్చు. నెయ్యి, పసుపు కలిపిన మిశ్రమాన్ని ముఖానికి చక్కటి ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. దాదాపు 15 నిమిషాల పాటు పూర్తిగా ఆరనివ్వండి. తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని కడగాలి. ముఖంలో ట్యాన్ పూర్తిగా తొలగించి మెరిసే చర్మాన్ని పొందడానికి, నెయ్యి, పసుపు కలిపి ఫేస్ ప్యాక్ తయారు చేసుకోవచ్చు. నెయ్యి, పసుపు కలిపిన మిశ్రమాన్ని ముఖానికి చక్కటి ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. దాదాపు 15 నిమిషాల పాటు పూర్తిగా ఆరనివ్వండి. తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని కడగాలి.

4 / 5

ముఖం మీద మొటిమలు, నల్లటి వలయాలు ఉంటే.. ప్రతిరోజూ నెయ్యితో మీ ముఖాన్ని మసాజ్ చేయడం ప్రారంభించండి. నెయ్యి ఒక సహజ యాంటీఆక్సిడెంట్, ఇది చర్మ సమస్యలను మూలం నుండి తొలగిస్తుంది. కళ్ళ కింద నల్లటి వలయాలు, నల్లటి మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది. నెయ్యితో తయారు చేసుకునే ఈ ఫేస్ ప్యాక్‌ను వారానికి రెండుసార్లు ఉపయోగించవచ్చు. ఈ ఫేస్ ప్యాక్ ను మీ ముఖం మీద ఉపయోగించేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రధానంగా ఈ సమయంలో మీ కళ్ల ప్రాంతంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ముఖం మీద మొటిమలు, నల్లటి వలయాలు ఉంటే.. ప్రతిరోజూ నెయ్యితో మీ ముఖాన్ని మసాజ్ చేయడం ప్రారంభించండి. నెయ్యి ఒక సహజ యాంటీఆక్సిడెంట్, ఇది చర్మ సమస్యలను మూలం నుండి తొలగిస్తుంది. కళ్ళ కింద నల్లటి వలయాలు, నల్లటి మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది. నెయ్యితో తయారు చేసుకునే ఈ ఫేస్ ప్యాక్‌ను వారానికి రెండుసార్లు ఉపయోగించవచ్చు. ఈ ఫేస్ ప్యాక్ ను మీ ముఖం మీద ఉపయోగించేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రధానంగా ఈ సమయంలో మీ కళ్ల ప్రాంతంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

## ప్రోటీన్ బార్లు ఆరోగ్యానికి మంచివేనా..

# వీటి వల్ల కలిగే బెనిఫిట్స్.. సైడ్ ఎఫెక్ట్స్ గురించి తెలుసా?



ఒకప్పుడు కుటుంబ సభ్యులతో కలిసి, ప్రశాంతంగా భోజన బల్లపై కూర్చుని అల్పాహారాన్ని ఆస్వాదించే సంప్రదాయం ఉండేది. కానీ, నేటి జీవితంలో వేగం పెరగడంతో అల్పాహారం యొక్క నిర్వచనమే మారిపోయింది. ప్రస్తుతం చాలా మందికి ఉదయం ఈమెయిల్స్ చూస్తూనే ఓ టోస్ట్‌ను త్వరగా తినేయడం, లేదా ఒక చెంచా సీరియల్‌ను మింగేయడం మామూలైపోయింది. మరికొందరు అయితే, అల్పాహారాన్ని పూర్తిగా దాటవేస్తున్నారు. ప్రోటీన్ బార్లు ఆరోగ్యానికి మంచివేనా.. వీటి వల్ల కలిగే బెనిఫిట్స్.. సైడ్ ఎఫెక్ట్స్ గురించి తెలుసా?నేటి ఆధునిక జీవనశైలిలో ఉరుకుల పరుగుల మధ్య బ్రేక్‌ఫాస్ట్ త్వరగా ముగించడం సాధారణమైపోయింది. సమయంతో పరుగులు తీస్తున్న మనకు, ప్రోటీన్ బార్‌లు ఎంతో సౌకర్యవంతమైన ఎంపికగా మారాయి. మరి, ఇవి నిజంగా ఆరోగ్యకరమైనవేనా? ఇవి పోషకాహార లోపాలకు దారి తీయగలవా? నిపుణులు ఏమంటున్నారో తెలుసుకుందాం..

**ప్రోటీన్ బార్ల ప్రాబల్యం ఆరోగ్య ప్రదాతలా?**

ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపే యువతలో ప్రోటీన్ బార్‌లు ఇప్పుడు ఒక ప్రముఖ అల్పాహార ఎంపికగా నిలుస్తున్నాయి. సౌకర్యవంతంగా ఉండటంలో వీటికి తిరుగులేదు. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు, మెట్రోలో లేదా క్యాబ్‌లో వెళ్తున్నప్పుడు, ప్రోటీన్ బార్ తినడం సులభమైన ఎంపిక. దీనికి తోడు, "ఆరోగ్యకరమైనది" అనే భావనతో, అల్పాహారంగా 10-15 గ్రాముల ప్రోటీన్‌ను తీసుకున్నామనే సంతృప్తి లభిస్తుంది.

**ప్రోటీన్ బార్‌లు: అథ్లెట్ల నుంచి సామాన్యుల వరకు**

గతంలో, ప్రోటీన్ బార్‌లు లేదా హై-ప్రోటీన్ స్నాక్ బార్‌లు అథ్లెట్లను లక్ష్యంగా చేసుకుని తయారు చేయబడ్డాయి. సుమారు 1980ల సమయంలో, ఇవి కండరాలను బలోపేతం చేయడానికి, ముఖ్యంగా వ్యాయామం తర్వాత, త్వరిత, సులభమైన ప్రోటీన్ బూస్ట్‌లను అందించాయి. కాలక్రమేణా, 20వ శతాబ్దం చివరలో, అవి విస్తృత ఫిట్‌నెస్ మార్కెట్‌లో స్థానం సంపాదించుకున్నాయి. పెరుగుతున్న ఫిట్‌నెస్ పోకడలు, సోషల్ మీడియా వాటి విస్తృత వినియోగానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. అయితే, ఉదయాన్నే భోజనం వండుకోవడానికి సమయం లేని నేటి తొందరపాటు జీవనశైలిలో, ఈ బార్‌లు ఆఫీసు బ్యాగుల్లోకి దూసుకుపోయాయి. కానీ, ప్రోటీన్ బార్‌లు మీ అల్పాహారాన్ని భర్తీ చేయగలవా? నిపుణులు దీన్ని 'ఘోరమైన ఆలోచన'గా పరిగణిస్తున్నారు. ప్రోటీన్ బార్‌లు, ప్రోటీన్ పౌడర్ల మాదిరిగానే, సప్లిమెంట్ (అనుబంధ ఆహారం) కేటగిరీ కిందకు వస్తాయి.

**ప్రోటీన్ బార్‌లను ఎంత మోతాదులో తీసుకోవాలి?**

కొన్ని ప్రోటీన్ బార్‌లలో 10 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది, అయితే 20 గ్రాముల ప్రోటీన్, 10 గ్రాముల ఫైబర్, చక్కెర లేని, మరియు జీర్ణ సమస్యలను కలిగించని స్వీటెనర్లు లేని బార్‌ను ఎంచుకోవాలని సిఫార్సు చేయబడింది. రోజుకు ఒకటి లేదా రెండు ప్రోటీన్ బార్‌లను అనుబంధంగా, రోజంతా సమతుల్య ఆహారంతో పాటు తీసుకోవడం ఆమోదయోగ్యంగా పరిగణించబడుతుంది.

**లాభాలు:**

క్రీడాకారులకు, ముఖ్యంగా వ్యాయామం ముందు, తరువాత తక్షణ ప్రోటీన్, శక్తి అవసరాలను తీర్చడానికి ప్రోటీన్ బార్‌లు సహాయపడతాయి. ఇవి కండరాల పెరుగుదల, మరమ్మతుకు మద్దతు ఇస్తాయి. త్వరిత పోషకాహార అవసరాలకు ఇవి మంచి ఎంపిక కాగలవు. ప్రోటీన్ బార్‌లు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నిర్వహించడానికి, సంతృప్తికరమైన అనుభూతిని అందించడానికి సహాయపడతాయి. విటమిన్లు, ఖనిజాలు కలిపిన ఫోర్టిఫైడ్ ప్రోటీన్ బార్‌లలో అదనపు ప్రయోజనాలు ఉంటాయి.

**నష్టాలు:**

ప్రోటీన్ బార్‌లలో తరచుగా అధిక కొవ్వు, చక్కెర, కృత్రిమ స్వీటెనర్లు ఉంటాయి. ఇవి అధికంగా ప్రాసెస్ చేయబడినవి. ఇవి పూర్తిగా సమతుల్యమైన భోజనం కాదు, దీర్ఘకాలికంగా భోజన ప్రత్యామ్నాయంగా ఉపయోగించకూడదు. అధిక ప్రోటీన్ తీసుకోవడం వల్ల కండరాలు ఎక్కువగా అభివృద్ధి చెందవు. బదులుగా, ఇది కాలేయం, మూత్రపిండాలపై ఒత్తిడిని కలిగించవచ్చు, నిర్జలీకరణ ప్రమాదాన్ని పెంచుతుంది. పిల్లలకు వీటిని రికమెండ్ చేయరు.

# బెల్లంపల్లి పట్టణ ఆటో డ్రైవర్ల సమావేశం



**బెల్లంపల్లి మే 16(అఖండ భూమి న్యూస్):**బెల్లంపల్లి నుండి మంచిర్యాలకు నడిపే ఆటో డ్రైవర్లు కాకి యూనిఫామ్ ఆటో టాప్ నెంబర్ డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ తప్పనిసరి,కాంట చౌరస్తా నుంచి ఓల్డ్ బస్టాండ్ వరకు ఇరువైపులా ప్యాసింజర్లను దించి ఎక్కించుకునే వరకే ఆటోలు ఆపాలి పార్కింగ్ లేనందున ఆర్టీసీ బస్సులు ఇందులో నుంచే నడవడం బైకులు కార్లు ఇదే రోల్ లో వెళ్ళడం వలన ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి తక్షణమే మున్సిపల్ కమిషనర్,మున్సిపల్ చైర్మన్ స్పందించి గత 30 ఏళ్ల క్రితం ఉన్న ఆటో పాయింట్లు కబ్జాలకు గురైన రోడ్డుకు ఇరువైపులా ట్రాఫిక్ జాంకు కారకులైన షాపుల యజమానులపై చర్యలు తీసుకొని ఆటో పార్కింగ్ ఏర్పాటు చేయాలి.అనునిత్యం వేల సంఖ్యలో బెల్లంపల్లి పట్టణానికి కిరాణా షాప్ దగ్గరికి నిత్యవసర వస్తువుల కొనుగోలు బెల్లంపల్లిలో ఉన్నటువంటి రెడీమేడ్ షాపుల వద్దకు అధిక సంఖ్యలో ప్రయాణికులను తీసుకొస్తున్నాం.తిరుగు ప్రయాణంలో తీసుకువెళ్లే క్రమంలో ట్రాఫిక్ జామ్ సమస్యలు ఏర్పడడం వల్ల రోడ్డుకు పార్కింగ్ లేనందున ఆటో రోడ్డు పక్కనే ఆపి ప్యాసింజర్ లని ఎక్కించే సమయంలో పోలీస్ పెనాల్టీలు వస్తున్నారు.ఆటో డ్రైవర్లకు కాంట చౌరస్తా నుండి ఓల్డ్ బస్టాండ్ వరకు బెల్లంపల్లి పట్టణంలో ఉన్నటువంటి 34 వార్డులలోన ఉన్న ఆటో డ్రైవర్లకు 600 మంది ఆటో డ్రైవర్లకు అన్యాయం జరుగుతుంది.వివిధ ప్రాంతాల నుండి బెల్లంపల్లికి విచ్చేసి అద్దలుగా మార్చుకొని ఆటో అడ్డాలు ఉన్నప్పటికీ వారి అడ్డాల పైన వారు ఉండకుండా బెల్లంపల్లి పట్టణంలో విచ్చలవిడిగా ఉదయం 6 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు తిరిగి వెళ్ళిపోతున్నారు.అదే సమయంలో బెల్లంపల్లి పట్టణ ఆటోలు సాయంత్రం సమయంలో లోకల్ కు వస్తున్నాయి అందువల్ల బెల్లంపల్లి పట్టణ 34 వార్డులో ఉన్నటువంటి ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలి.బెల్లంపల్లి పట్టణ కాంట చౌరస్తా నుండి ఓల్డ్ బస్టాండ్ వరకు వార్డ్ కౌన్సిలర్ల పరిధిలో ఉన్నవారు స్పందించి ఆ పరిధి కౌన్సిలర్ల ద్వారా ఆటో పార్కింగ్లు ఏర్పాటు చేయించాలి లేనియెడల ఆటోలు కాంట చౌరస్తాకే పరిమితం చేసి కాంట చౌరస్తాలోనే ఆటో స్టాండ్ ఏర్పాటు చేస్తాం.ఒక ఆటోలు కూడా కాంట చౌరస్తా నుంచి ఓల్డ్ బస్టాండ్ వరకు వెళ్లకుండా ఆపేస్తాం,మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ చైర్మన్ పరిధిలో ఉన్న కౌన్సిలర్ల ద్వారా బెల్లంపల్లి పట్టణ ఆటో డ్రైవర్లకు ఆటో స్టాండ్లు ఏర్పాటు చేయించాలని ఈ సమావేశంలో తీర్మానించుకున్నమ్మన్నారు....

# విటమిన్ బి 12 లోపంతో బాధపడుతున్నారా ఈ ఒక్క వస్తువును పెరుగుతో కలిపి తినండి..



మన ఆరోగ్యానికి విటమిన్లు, మినరల్స్ అవసరం తప్పనిసరి. విటమిన్ల లోపం కారణంగా తీవ్ర అనారోగ్యాల బారినపడాల్సి వస్తుంది. శరీరానికి అత్యంత అవసరమైన సూక్ష్మ పోషకాల్లో విటమిన్ బి12 ఒకటి. విటమిన్ బి 12 మన శరీరానికి చాలా ముఖ్యమైనది. ఇది నీటిలో కరిగే విటమిన్. రక్తహీనత నుంచి మతిమరుపు వరకు.. నరాల బలహీనత నుంచి డిప్రెషన్ వరకు ఎన్నో రకాలుగా ఇది మనల్ని ప్రభావితం చేస్తుంది. మన శరీరంలో విటమిన్ బి 12 తగినంత లేకపోతే అనేక సమస్యలు ఎదుర్కొవాల్సి వస్తుంది. ముఖ్యంగా అరికాళ్లు, అరచేతుల తిమ్మిర్లు ఎక్కువగా వస్తుంటాయి. అయితే, దీనిని భర్తీ చేసేందుకు తగిన ఆహారాన్ని తీసుకోవచ్చు. అయితే దీన్ని పెంచుకోవడానికి ఆహారంలో ఏయే అంశాలు చేర్చుకోవాలో చాలా మందికి తెలియదు. కాబట్టి, అందుకు అవసరమైన ఆహారాలేంటో తప్పనిసరిగా తెలుసుకోవాల్సి ఉంటుంది. పెరుగులో కొంత మొత్తంలో విటమిన్ బి 12 ఉంటుంది. కానీ మీరు దానికి పోషక ఈస్ట్ జోడించినప్పుడు, ఇందులోని బి 12 మరింత ఎక్కువ అవుతుంది. ముఖ్యంగా శాకాహారులకు ఇది ఎంతో మేలు చేస్తుంది. పోషక ఈస్ట్ అనేది ప్రత్యేక ఆహార-గ్రేడ్ ఈస్ట్ నుండి తయారైన పసుపురంగు పొడి. దీనికి కృత్రిమంగా విటమిన్ బి12 కలుపుతారు. ఇది జున్ను వలె రుచిగా ఉంటుంది. మరియు మార్కెట్లో సులభంగా లభిస్తుంది. మీరు 1 కప్పు పెరుగులో 1 టీస్పూన్ పోషక ఈస్ట్ తీసుకోవచ్చు. దీన్ని బ్రేక్ ఫాస్ట్ లేదా లంచ్ తో తీసుకోవచ్చు. రుచిని పెంచడానికి మీరు కొద్దిగా నల్ల ఉప్పు లేదా కాల్చిన జీలకర్రను జోడించవచ్చు. రోజూ పెరుగులో 1-2 టీస్పూన్ల న్యూట్రీషియస్ ఈస్ట్ కలిపి తీసుకుంటే సరిపోతుంది. ఇది మీ రోజువారీ విటమిన్ బి 12 అవసరాన్ని చాలావరకు నెరవేరుస్తుంది.

**బహిరంగంగా ధూమపానం చేస్తే రూ.13,000 ఫైన్ కట్టాల్సిందే...!**

మేకప్ లేకుండా చూసుడు కష్టమే..! ఎయిర్‌పోర్టులో మహిళకు వింత అనుభవం


అలాంటి మెసేజ్‌లతో జర భద్రం..! హైదరాబాద్ జలమండలి అలెర్ట్..

అమెరికా స్పెల్లింగ్ బీ పోటీల్లో భారత సంతతి బాలుడి ఘన విజయం..

అయితే, ఇది ప్రత్యేకించి మీరు మాంసం, చేపలు తినకపోతే. ఈ మిశ్రమం విటమిన్ బి 12 లోపాన్ని తొలగిస్తుంది. ఇది అలసట, బలహీనత మరియు మతిమరుపు వంటి సమస్యలను తగ్గిస్తుంది. పెరుగు ప్రోబయోటిక్ కాబట్టి ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మీకు ఈస్ట్ అలెర్జీ ఉంటే లేదా మీరు ఏదైనా ప్రత్యేక మందులు తీసుకుంటుంటే, వైద్యుడిని అడిగిన తర్వాత మాత్రమే తీసుకోండి. పెరుగులో లాక్టోస్ ఉంటుంది, కాబట్టి లాక్టోస్ అసహనం ఉన్నవారు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతిరోజూ పెరుగు మరియు పోషక విలువలు తీసుకోవడం ద్వారా, మీ శరీరంలో విటమిన్ బి 12 స్థాయి క్రమంగా మెరుగుపడుతుంది. శాకాహారులు బి 12 పొందడానికి ఇది సరళమైన, చౌకైన మరియు ప్రభావవంతమైన మార్గం.

## ఉలవలు తింటే ఇన్ని లాభాలా..?

# ఈ అనారోగ్యాలన్నీ పరార్..!



ఉలవలు జీర్ణ ప్రక్రియను మెరుగుచేస్తాయి. మలబద్ధకం, గ్యాస్ వంటి జీర్ణవ్యవస్థ సమస్యలను నివరిస్తుంది. కిడ్నీల్లో రాళ్ల సమస్యతో బాధపడేవారికి ఉలవలు ఎంతో బాగా ఉపయోగపడతాయి. బరువు తగ్గాలనుకునే వారికి చక్కటి ఔషదంలా ఉపయోగపడతాయి. కఫం సమస్యలు కూడా రావు.దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉలవలు ఆకలిని పెంచుతాయి. పిల్లలకు ఉలవులు పెడితే మంచిది. ఉలవలు ఎంతో ఆరోగ్యకరం. వీటిని క్రమంగా తీసుకోవటం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలుంటాయి. ఉలవల్లో ప్రోటీన్లు, ఐరన్, క్యాల్షియం, ఫాస్ఫరస్, ఫైబర్ అధికంగా ఉంటాయి. వీటిని తీసుకోవటం వల్ల పోషకాహార లోపం సమస్యను అధిగమించవచ్చు. శరీరంలోని చక్కెర స్థాయిలను తగ్గించడంలో ఉలవలు ఎంతో మేలు చేస్తాయి. ఇవి డయాబెటిస్‌ను నియంత్రణలో ఉంచుతాయి. ఉలవలు తీసుకోవడం వల్ల అధిక ఫైబర్ కంటెంట్ లభిస్తుంది. ఫలితంగా మలబద్దకం, గ్యాస్ వంటి సమస్యల నుంచి ఉపశమనం దొరుకుతుంది. మన ఆరోగ్యానికి అవసరమైన అనేక పోషకాలు ఉలవలలో పుష్కలంగా ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వీటిలో ఫైబర్ ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఐరన్, పాస్ఫరస్, జింక్, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉన్నాయి. దీనిలో యాంటీ-అడిపోజెనిక్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ-హైపర్గ్లైసీమిక్, యాంటీ-హైపర్ కొలెస్ట్రాలెమిక్ లక్షణాలు ఉన్నాయి. చలికాలంలో ఉలువలు తీసుకుంటే%ూ% శ్వాస సమస్యలు తగ్గుతాయి. కఫం సమస్యలు కూడా రావు.దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉలవలు ఆకలిని పెంచుతాయి. పిల్లలకు ఉలవులు పెడితే మంచిది. ఉలువలను డైట్ లో చేర్చుకోవటం వల్ల మూత్రాశయ సమస్యలు తగ్గుతాయి. నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉలవల్లో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. వీటిని డైట్ లో చేర్చుకోవటం వల్ల ఎముకలు బలంగా తయారవుతాయి. ఉలవలు జీర్ణ ప్రక్రియను మెరుగుచేస్తాయి. మలబద్ధకం, గ్యాస్ వంటి జీర్ణవ్యవస్థ సమస్యలను నివరిస్తుంది. కిడ్నీల్లో రాళ్ల సమస్యతో బాధపడేవారికి ఉలవలు ఎంతో బాగా ఉపయోగపడతాయి. బరువు తగ్గాలనుకునే వారికి చక్కటి ఔషదంలా ఉపయోగపడతాయి.

# కార్డన్ సెర్చ్‌లో వాహనాల స్వాధీనం..

## రికార్డులు లేని వాహనాలపై పోలీసుల కఠిన చర్యలు



**వెల్దుర్తి, మే 16 (అఖండ భూమి):** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా వెల్దుర్తి పట్టణంలో శనివారం పోలీసులు ఆకస్మికంగా కార్డన్ సెర్చ్ నిర్వహించారు. స్థానిక ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ప్రత్యేక తనిఖీల్లో పట్టణంలోని ప్రధాన రహదారులు, అనుమానాస్పద ప్రాంతాల్లో విస్తృతంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో సుమారు 20 నుంచి 25 వాహనాలను అదుపులోకి తీసుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు, బీమా, డ్రైవింగ్ లైసెన్స్ తదితర రికార్డులను పరిశీలించారు. పరిశీలనలో నాలుగు వాహనాలకు సంబంధిత రికార్డులు లేకపోవడం గుర్తించిన పోలీసులు వాటిని సీజ్ చేసే చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ, నేర నియంత్రణతో పాటు చోరీ వాహనాల గుర్తింపు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచడంలో భాగంగానే కార్డన్ సెర్చ్ నిర్వహించినట్లు తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా అన్ని ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణంలో పోలీసులు చేపట్టిన ఆకస్మిక తనిఖీలతో వాహనదారులు అప్రమత్తమయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఫణిరాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పరోక్షసేవగా బయలువీరభద్రస్వామివారి విశేష పూజలు



**శ్రీశైలం మే 16 (అఖండ భూమి న్యూస్):** అమావాస్యను పురస్కరించుకుని శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామి వారికి దేవస్థానం విశేషపూజలను నిర్వహిస్తున్నది. ఈ సాయంకాలం పూజాదికాలు నిర్వహించబడుతాయి ప్రతీ మంగళవారం, అమావాస్యరోజులలో ఈ విశేషార్చనను జరిపించడం జరుగుతోంది. కాగా అమావాస్య రోజున భక్తులు కూడా పరోక్షసేవగా ఈ అర్చనను జరిపించుకునే అవకాశం కల్పించబడింది. ఈ రోజు పరోక్షసేవ ద్వారా 28 మంది భక్తులు ఈ విశేషపూజలను జరిపించుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల నుండేకాకుండా కర్ణాటక, తమిళనాడు, న్యూ ఢిల్లీ తదితర ప్రదేశాల నుండి కూడా భక్తులు ఈ పూజలను జరిపించుకుంటున్నారు. కాగా ఈ పూజాదికాల కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతి పూజను నిర్వహించబడుతుంది. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో వీరభద్రస్వామివారికి అభిషేకం జరిపించబడుతుంది. ఈ స్వామి ఆరాధన వలన గ్రహదోషాలు నివారించబడుతాయని, అరిష్టాలన్నీ తొలగి పోతాయని, ఎంతటి క్లిష్ట సమస్యలైనా పరిష్కరించబడతాయని, ప్రమాదాలు నివారించబడతాయని, సర్వకార్యానుకూలత లభిస్తుందని, అభీష్టాలు సిద్ధిస్తాయని పండితులు పేర్కొంటున్నారు. కాగా ఈ పరోక్షసేవ ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించేందుకు వీలుగా ప్రసార వివరాలు, ప్రసారాల సమయం మొదలైనవాటిని ఎప్పటికప్పుడు సేవాకర్తలకు తెలియజేయడం జరుగుతుంది. సేవాకర్తలేకాకుండా భక్తులందరు కూడా వీటిని శ్రీశైలటి.వి / యూ ట్యూబ్ ద్వారా వీక్షించే అవకాశం కల్పించబడుతుంది. ఇతర వివరములకు దేవస్థానం సమాచార కేంద్ర ఫోన్ నంబర్లు 83339 01351 / 52 / 53 / లను సంప్రదించవచ్చును